సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 10 జనవరి 2024 : పేజీలు 12

## అర్హులందరికీ సంక్షేమం అందాలి : ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సీఎం జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దతిప్ప సముద్రం మండలంలోని అగ్రహారం, కందుకూరు, పాత కందుకూరు, గొల్లపల్లి, గొడుగోరుపల్లి, కాట్నగల్లు, బూచిపల్లి, దూలం వారిపల్లి, గుడ్డంవారిపల్లి, గ్రామాల్లో గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న, వైస్ ఎంపీపీ శోభా శంకర్, వైసీపీ మండల కన్వీనర్ గణపతి రెడ్డి, డ్రిప్‌రమణ, ఎంపీడీవో గిరిధర రెడ్డి, ఏవో ప్రేమలత, ఎంఈఓ నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రధాని మోడీ మత విద్వేషం, నియంతృత్వమే

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

### -ఏపీసిసి మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అలీఖాన్ ధ్వజం



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** భారతదేశంలో మతవిద్వేష పాలన సాగిస్తూ నియంతలా కొనసాగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ హై లెవెల్ కమిటీ, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు నిదర్శనమని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరు హై లెవెల్ కమిటీ జనవరి 15వ తేదీలోగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం అమలు పై ప్రజల అభిప్రాయాలు తెలపాలని కోరడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సదరు హై లెవెల్ కమిటీ ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం కొత్త చట్టాలు చేయడానికి లేదా పాత చట్టాల సవరణకు లా కమిషన్ ఆఫ్ ఇండియా ద్వారా మాత్రమే ప్రతిపాదనలు, ప్రజల అభిప్రాయాల స్వీకరణ ఇతర అధికారిక వ్యవహారం పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వానికి ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న అంశం కూడా భారత ఎన్నికల సంఘం పరిధిలోకి వస్తుందన్నారు. ఈ విధంగా రాజ్యాంగం ప్రకారం భారత ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ పరిధి లోని ఎన్నికల నిర్వహణ, ఇతర వ్యవహారాల్లో హై లెవెల్ కమిటీ, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోలేదన్నారు. కాబట్టి బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన హై లెవెల్ మిగతా 2లో

# అన్ని వర్గాల అభివృద్ధే సీఎం ధ్యేయం

### - ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం జగన్ ధ్యేయం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డు బాలాజీ స్కూల్ వద్ద ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని అక్కడికి విచ్చేసిన వార్డులోని ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి, ఆ వార్డుకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందని క్లుప్తంగా వివరించి ఆదిత్య స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన వైసీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తమ పార్టీ హయాంలో రోడ్లు, నీరు, కాలువల ఆధునీకరణ, పేదరిక నిర్మూలనకు కృషి, విద్యా, వైద్య రంగాలలో సమూలమైన మార్పులు తీసికొని వచ్చి వుంటేనే వైసీపీ కి ఓటేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ రావుల కొల్లు అరుణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు పెద్దపీట వేశారని అమ్మ ఒడి విద్యా దీవెన వైఎస్ఆర్ ఆసరా పెన్షన్ కానుక వైఎస్ఆర్ నేతన్న నేస్తం జగనన్న విద్యా దీవెన ఇలా ఎన్నో రకాలుగా మహిళలను అండగా నిలబడి నేనున్నానంటూ మహిళలకు భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆమె తెలిపారు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తమ వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని ఒక కోటి 50 లక్షలు రూపాయల తో అభివృద్ధి పనులను చేశారని వివరించారు. డ్రైనేజీ కాలువలు రోడ్లు నాడు నేడు క్రింద స్కూలు మరమ్మత్తులు చేశారు అలాగే వార్డులో మంచినీటి సమస్య లేకుండా పూర్తి చేశారు మరెన్నో అభివృద్ధి పనులు చేసి మా వార్డును ఎంతో అభివృద్ధి పథంలో నడిపించారు గత ప్రభుత్వ కంటే ఈ ప్రభుత్వంలో తమ వార్డులో అభివృద్ధి పనులు జరిగాయని తాను కౌన్సిలర్ ఆయన తర్వాత వార్డ్ లోని ప్రజలకు సమస్యలు అన్నిటిని పూర్తి చేశామని నేతల నేస్తలకు ఎంతో అభివృద్ధి చేశామని రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి వార్డులో ఏ సమస్య లేకుండా చూసుకుంటామని ఆమె తెలిపారు. ఇంత మంచి చేసిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆమె సందర్భంగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 40 వార్డ్ ఇంచార్జ్ రావులకొల్లు నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, 41 వ వార్డు ఇన్చార్జి గంజికుంట రామాంజనేయులు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నరసింహులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు మహిళ నాయకురాల్లు, గృహసారదులు, సచివాలయ కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛభార్గత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వరా



వివరాలు 3లో




భావితరాల భవిష్యత్తుకు చంద్రబాబు మార్గదర్శకుడు

వివరాలు 4లో

### అభినవ అంబేద్కర్ మన జగనన్న



## మానసిక వికలాంగుడిని దీనబంధు ఆశ్రమానికి తరలింపు

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:**పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి ఎదురుగాగల జూబ్లీ బస్టాండ్ వద్ద గత కొన్నిరోజులుగా మతిస్థిమితం లేని హిందీ మాట్లాడే అరీఫ్ అనే వ్యక్తి డ్రైనేజీ నీటిలో పడిపోయి ఉండడం గమనించిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి తదితరులు వెంటనే స్పందించి ఆటో ఏర్పాటుచేసి, స్వచ్ఛందసేవకుడు హరీష్ సహకారంతో, ఆమానసిక వికలాంగుడిని లింగాల గ్రామ సమీపంలో గల దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమానికి తరలించడం జరిగింది. మతిస్థిమితంలేనివ్యక్తిని శరణాలయానికి తరలించి మానవీయతను చాటుకున్న మున్సిపల్ చైర్మన్ కు, స్వచ్ఛంద సేవకులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.



## రాష్ట్రంలో నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్, బిజెపి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఒంటిమిట్టలోని బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులను నట్టేట ముంచాడు నేను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పడం మర్చిపోయారా సంవత్సరంలో జనవరి ఒకటో తేదీ క్యాలెండర్ మారినట్టు ప్రతి సంవత్సరం కూడా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి మీ పూర్తి సమయం ఇంకొక 100 రోజుల్లో పూర్తవుతుంది ఇప్పటికీ మీ జాబ్ క్యాలెండర్ ఎక్కడ లక్షలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడి ఏం చేయాలో దిక్కు తోచుగా పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారు దీనికి నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో విజయవాడలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశీ నాయకత్వంలో రెండు రోజుల నుండి ఆమర నిరాహార దీక్ష చేస్తున్నారు వారితోపాటు వందలాదిమంది యువకులు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్ జీకే నాగరాజు బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గురూజీ వర్మ మండల ఉపాధ్యక్షులు రామయ్య బీరంగుల రామయ్య బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరామయ్య పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ అంతరాయం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**బ్రాహ్మణ పల్లి 220 కేవీ సబ్ స్టేషన్ నందు, 33/11కె వి కు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం, సబ్ స్టేషన్ నందు మరమత్తులు చేయదలచాము. రాజంపేటటౌన్, రాజంపేట, పుల్లంపేట, పేనగలూరు మండలాల పరిధిలోని ఉన్న అన్ని గ్రామాలు అనగా 33/11 కేవీ బ్రాహ్మణ పల్లి, ఆకేపాడు, తాళ్ళపాక,హెచ్ చేర్లో పల్లి,కట్ట కింద పల్లి, కొండ్లో పల్లి, మందరం, పివిజీ పల్లి, దొండ్లో పల్లి, రెడ్డి పల్లి, వత్తలూరు, బావికాడ పల్లి, కొండూరు, పెనగలురు, బెస్టపల్లి, టి.జీ. పల్లి సబ్ స్టేషన్ మరియు వీటి పరిది లో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 08.00 నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకులి నిలిపి వేయబడును. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఏపియస్పిడీసియల్ డిఈ సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

## సేవల పొడిగింపుకు ఎంపీకి ధన్యవాదాలు

**-డిఆర్యుసిసి మెంబర్ షామీర్ భాష**



**పులివెందుల మేజర్ న్యూస్:** గుంతకల్ డివిజనల్ పరిధిలోని డిఆర్యుసిసి పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ వై షామీర్ భాష జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి మరియు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వివరాలకు వెళితే రెండు సంవత్సరాల వ్యవధి గల డిఆర్యుసిసి పదవి కాలంలో షామీర్ భాష అందించినటువంటి సేవలకు గుర్తింపును కలిగిస్తూ మరో ఆరు నెలల పాటు ఆయన పదవీ కాలాన్ని పొడిగించాలంటూ జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి అందించినటువంటి విజ్ఞప్తి మేరకు రైల్వే కేంద్ర కార్యాలయం నుండి మరో ఆరు నెలల పాటు డిఆర్యుసిసి మెంబర్గా షామీర్ భాష పదవీ కాలాన్ని పొడిగిస్తూ స్థానిక గుంతకల్ డివిజన్ రైల్వే డిఆర్ఎంకి సమాచారం అందించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువత జనరల్ సెక్రెటరీ, డిఆర్యుసిసి మెంబర్ అయినటువంటి వై శామీర్ భాష ఎంపీ అవినాష్ రెడ్డికి కేంద్ర మంత్రి వైష్ణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తన పదవీ కాలాన్ని ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## 12న ఇంటాక్ ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు

**చెన్నూరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా భారత జాతీయ వారసత్వ సంస్కృతి పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు చెన్నూరులో మహిళలకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంక్రాంతి సంబరాలలో మహిళలకు ముగ్గుల పోటీలు,మ్యూజికల్ చైర్స్,టగ్ ఆఫ్ వార్ తదితర విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు.పోటీల అనంతరం విజేతలకు అదే రోజు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.ఆసక్తిగల మహిళలు తమ పేర్లను చెన్నూరులోని విజేత మహిళా మండలి అధ్యక్షురాలు గోసుల అరుణకుమారి ఫోన్ నంబర్ 6305248077లో 11వ తేదీలోగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకుందాం : మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు కోసం సైకిల్ గుర్తుకు ఓటేయాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 50వరోజు మునిసిపాలిటీ పరిధిలోని కొర్రపాడురోడ్డు లోని వివేకానంద క్లాత్ మార్కెట్ నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ప్రచారం చేసి రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద క్లాత్ మార్కెట్ అసోషియేషన్ వంకదార వీరభద్రయ్య జానపాటి రామకృష్ణ ఉండేలా శంకర్ రెడ్డి రామచంద్రయాదవ్, అమూల్య కృష్ణ, రామకృష్ణయ్య, జానకి రామయ్య, ఊట్ల గోపాల్, మార్తల భాస్కర్ రెడ్డి, పోలంకి సురేష్, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు పాములేటి నరసింహులు యర్రన్న సోమా బాలయ్య తలారి పుల్లయ్య టప్పా మహబూబ్ బాషా మాజీ సర్పంచ్లు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి అర్కటవేముల కృష్ణారెడ్డి, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, నాయకులు ధనిరెడ్డి శేఖర్ రెడ్డి, నంద్యాల భార్గవరెడ్డి, మార్తల గురివిరెడ్డి, గోపవరం లక్ష్మణ్, శెట్టిపల్లె భాస్కర్, బద్వేలి రవీంద్రారెడ్డి, సాంబశివుడు, జక్కా సింగారయ్య, గూడా మల్లి, రిటైర్డ్ డిఇ శివారెడ్డి, మార్తల గురివిరెడ్డి, నంద్యాల ముకుందరెడ్డి, చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య, నక్కలదిన్నె సుబ్బారెడ్డి, వద్ది ఓబులేసు, దోడియం వెంకటసుబ్బారెడ్డి, ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి, బి.బాబు, చౌటపల్లె రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి, నక్కలదిన్నె దానియేలు, మైనార్టీ నాయకులు గఫార్, అబ్దుల్ రసూల్, సొద్దలదిన్నె దస్తగిరి, మదార్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు రాస్తారోకో

**చిట్వేరి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్యాల మండలం అంగన్వాడీల సమ్మె 29వ రోజు చిట్వేల్ లోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి ఐసిడిసి ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మె తీవ్రతను పెంచుతామని సిఐటియు సభ్యులు సుజాత జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు పందికాల మనీ అన్నారు ఇప్పటికైనా ఏస్మా చట్టాన్ని ప్రయోగించ డానికి వారు తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు సభ్యులు సుధామణి సభ్యులు భాను శైలజ శాంతమ్మ శ్రీదేవి కెవిపి సభ్యులు పెంచలయ్య చిట్వేలి సిఐటియు సభ్యులు జీలకర సిద్దు,నాని తదితరులు పాల్గొన్నారు.




## వన్ నేషన్ వన్ ఎలక్షన్

**(మొదటి పేజీ తరువాయి)**కమిటీ రాజ్యాంగం ప్రకారం చెల్లదన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ గ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదరు కమిటీ ఏకపక్షంగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. భారతదేశ సమాజాన్ని హిందూ ముస్లింలుగా విభజించి మత విద్వేషాలు రెచ్చగొడుతూ తద్వారా అధికారంలోకి మరోసారి వచ్చేం దుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కీలుబొమ్మ అయిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోం అన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అటకెక్కించి నియంతత్వ పరిపాలన కొన సాగిస్తోందని ఆరోపించారు. అందువల్ల ఈ దుర్మార్గ పాల న నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాబట్టి భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలందరూ మూకుమ్మడిగా ఈ ప్రతిపాద నను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. లేని పక్షంలో నరేంద్ర మోడీ మత విద్వేషం , నియంతృత్వం దేశంలోని ప్రజాస్వామ్యాన్ని సమాధి చేస్తుందని హెచ్చరించారు . రానున్న రాష్ట్ర శాసనసభ లోక్సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి, నరేంద్ర మోడీకి తగిన సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం ప్రకారం గా వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు విరుద్ధమన్నారు ప్రజలు శాంతియుతంగా భిన్నత్వంలో ఏకత్వం తో పాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలతో కూడిన సమాఖ్య విధానమే దేశానికి ఆదర్శమని ఉంటుందన్నారు కానీ బిజెపి ప్రభుత్వం ప్రజల సమాధులపై అధికారం నిర్మించడానికి ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ 46, 47 డివిజన్ ఇన్చార్జీలు పఠాన్ ఫైరోస ఖాన, పఠాన్ షరీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దశెట్టి పల్లె లో మంగళవారం రెండవ రోజు వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలు, దాని ద్వారా పల్లె స్థాయిలో లబ్ధి పొందే విధానాల గురించి తెలియజేయడం కోసం ఒక ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చినటువంటి పథకాల వివరాలను ఇందులో భాగంగా తెలియజేశారు. ఒక్కొక్క పథకం గురించి సంబంధిత అధికారి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుంచి డైరెక్ట్ గా వస్తున్నటువంటి పథకాల గురించి మంచిగా ప్రజలకు వివరించమని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలైనటువంటి ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, బిజెపి మాజీ నాయకుడు ప్రసాద్ రవి బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ వరప్రసాద్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు జమ్మయ్య, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

**-కార్యదర్శి నరసింహులు.**



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సామాజిక సమతా సంకల్ప కార్యక్రమాన్ని కార్యదర్శి నరసింహులు ప్రారంభించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తోనే సాధ్యమైనట్లు కార్యదర్శి నరసింహులు కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని కొనియాడుతూ ప్రతిఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అదేవిధంగా దేశానికి ఆయన చేసిన సేవలు కొనసాగిస్తామని సామాజిక సమతా సంకల్ప కార్యక్రమానికి హాజరైన అందరి చేత సంతకాలతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రతి సచివాలయం నుండి ఐదు మంది హాజరయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రతినిధులు, ప్రజా సంఘాలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వరా



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు, 20 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ అధికారులపై మండిపడ్డారు.పోరుమామిళ్ల మండల ఈవోపీఆర్డి యాస్మిన్, ఈవో వెంకటసుబ్బయ్య లకు స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ 20 నెలలు వేతనాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పాల పదార్థాలు ఏ ఒక్క షాపుకు వెళ్లిన మీకు ఇవ్వము అని ముఖం మీద చెప్పేస్తున్నారు. ఎవ్వరు కూడా ఇవ్వడం లేదు, ఎన్నిరోజులు మాకు ఈబాధలు, నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ కార్మికులను ఏర్పాటుచేసి, క్లీన్ అండ్ గ్రీన్ ఇండియా మార్చే విధంగా ఫోటోలు తీసుకోవడం, కార్మికులను కలుపుకొని రాష్ట్రంలోని ప్రతి అధికారి ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టుకున్న శబ్ద వారికి వేతనాలు ఇవ్వడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యాని మండిపడ్డారు.కార్మికులకు డ్రస్సులుగానీ, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంగాని, ఉద్యోగ భద్రతగాని, కనీస వేతనం అమలు చేయడంలో గాని, అధికారులు విఫలమయ్యార న్నారు. 15 ఫైనాన్స్‌లో కార్మికులకు వేతనాలు ఇవ్వాలని జీవోలు తెచ్చినప్పటికీ అవి చెత్త బుట్టకే పరిమిత అయినవి తప్ప, కార్మికులకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు సంక్రాంతి పండగ పూట పస్తులు ఉండకుండా వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు రామయ్య, చిన్న రామయ్య, యాకోబు, కార్మికులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**- అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు - 36 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం**



**వేంపల్లె మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం విజిలెన్స్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేసి పట్టుకున్నారు. విజిలెన్స్ అధికారి రెడ్డప్ప తెలిపిన వివరాల ప్రకారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద కదిరి ప్రాంతానికి చెందిన రవి, అక్రమ్ బాషాలు 2 సూమో వాహనాల ద్వారా అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఆ వాహనాలను తనిఖీ చేయగా 36 బస్తాల్లో రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు తెలిపారు. వీటివిలువ సుమారు రూ.1 లక్ష 90వేల వరకు ఉంటుందని వెల్లడించారు. రేషన్ బియ్యాన్ని, వాహనాలను రెవెన్యూ అధికారులకు అప్పజెప్పి, వారిపై వేంపల్లె పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌ని కలిసిన జనసేన నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆయన తనయుడు,యువ నాయకులు శ్రీరామ హరిహరణ్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి దారం అనితలు సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా శ్రీరామ రామాంజనేయులు జనసేనానికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై కాసేపు చర్చించామన్నారు.జనసేన కార్యక్రమాలను వేగవంతం చేయాలని,తెలుగుదేశం పార్టీతో కలిసి కార్యాచరణ చేపట్టాలని తెలిపారన్నారు. టిడిపి-జనసేన కూటమి అఖండవిజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారన్నారు.

# సెలవుదినాల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- బీవైఎస్ అధ్యక్షుడు పునీత్ డిమాండ్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలో సెలవుదినాల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై కఠినచర్యలు తీసుకోవాలని బహుజన యువసేన (బీవైఎస్) అధ్యక్షుడు పునీత్ డిమాండ్ చేశాడు.ఇందులో భాగంగా మంగళవారం పలు పాఠశాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించిందని,కానీ కొన్ని ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు మరీ ముఖ్యంగా పట్టణంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా సెలవులు ప్రకటించకుండా పాఠశాలలను నడుపుతున్నారన్నారు.సెలవులు ప్రకటించేది విద్యార్థుల మానసికఉల్లాసం కోసం,విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనుకాకుండా ఉండడానికన్నారు.ఇలాంటి విద్యాసంస్థలు సెలవులురోజుల్లో కూడా పాఠశాలలు నడుపుతూ విద్యార్థులని మానసికంగా ఇబ్బంది పెడుతూ,టీచర్లను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.డిఇఓ, ఎంఈఓలు సెలవు దినాల్లో ప్రైవేట్ పాఠశాలలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలన్నారు.ప్రభుత్వ నిబంధనలను బేఖాతారు చేస్తున్న విద్యాసంస్థలను ఉన్నత అధికారులు హెచ్చరించాలని,లేనిపక్షాన ఆ పాఠశాలల గుర్తింపు రద్దుచేసి వారిపై చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు.

# గర్భవతులు పోషక ఆహారం తీసుకోవాలి

**- ప్రభుత్వ వైద్యాధికారులు సురేష్ బాబు, వితసిత, రోషిణి**



**దువ్వూరు, మేజర్ న్యూస్:** గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ హెచ్ సురేష్ బాబు, డాక్టర్ పి.వికసిత, డాక్టర్ షేక్ రోషిణి లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం డాక్టర్ హెచ్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భవతులకు డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారులు మాట్లాడుతూ గర్భవతులు మంచి పోషక విలువలుఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు.76మంది గర్భవతు లు హాజరయ్యారని, వీరికి పరీక్షలు నిర్వహించి అందులో 16 మంది హైరిస్క్ గర్భిణీలను గుర్తించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పోయేటట్లు ప్లాన్ చేసుకోవాలనన్నారు.108 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కాన్పు అయిన వెంటనే బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రము ఇవ్వడం జరుగుతుందన్నారు.టీకాలు ఇప్పించమని తల్లులకు సూచనలు సలహాలు ఇస్తూ, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుఅయితే ఆర్థికవెసులుబాటు కలుగునని ఆయనతెలిపారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉంటే ఆశాలు ఏఎన్ఎంలు గుర్తించాలని, ఆ విధంగా అనుమానస్పద వ్యక్తులను మన పిహెచ్ సి కి పంపాలని వారు తెలియజేశారు. తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ ద్వారా సురక్షితంగా తల్లులను ఇంటికి చేర్చబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, హెల్త్ సూపర్వైజర్ మేరీ సువర్ణ ,ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టియు జిల్లా మైనార్టీ కన్వీనర్‌గా మున్వర్ బాష



**రాయచోటి, మేజర్ న్యూస్:** ఎస్‌టియు సంఘం పిలుపుమేరకు ప్రతి పోరాటంలో పాల్గొని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని ప్రముఖ ఉర్దూ ఉపాధ్యాయుడు, ఎస్టియు జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్.ఏ. ముల్వర్ భాష అన్నారు. యాస్ .టి .యు 77 వ వార్షికోత్సవ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారం మండల కేంద్రమైన మదనపల్లి లోని ఎస్ ఆర్ కె కళ్యాణమండపం లో నిర్వహించారని. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంయల్సీ కత్తి నరసింహారెడ్డితోపాటు రాష్ట్ర నాయకులు మల్లు రఘునాథ్ రెడ్డి, ,కుంభం బాల గంగి రెడ్డి, వై .సుబ్రహ్మణ్యం రాజు,అది నారాయణ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా హాజరై ముప్పై మండలాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొని అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు ఎన్నిక నిర్వహణలో భాగంగా జిల్లా అధ్యక్షునిగా అంకం శివరెడ్డి (రాయచోటి),కార్యదర్శిగా పోకలు మధు సుధన్ (మదనపల్లి),ఆర్థిక కార్యదర్శిగా ఆరవ వేణు గోపాల్ రెడ్డి (రాయచోటి),జిల్లా మైనార్టీ కన్వీనర్‌గా యస్.ఏ. మున్వర్ బాష(రాయచోటి),జిల్లా మైనార్టీ కమిటీ సభ్యులుగా అంజద్ బాష, రాష్ట్ర అసోసియేట్ సభ్యులు గా వై రవీంద్ర నాథ్ రెడ్డి ,వెంకట రమణ రెడ్డి ,యస్ రంగ రెడ్డి,పలువురిని జిల్లా కౌన్సిలర్లు గా అనుకోవడం జరిగింది. .జిల్లా మైనారిటీ కన్వీనర్ యస్.ఏ.మున్వర్ బాష మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకూ రెండవ సారి జిల్లా మైనార్టీ కన్వీనర్ గా ఎన్నిక చేసినందుకు గాను రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు కు కృతజ్ఞతలు తెలిపారు.

# 25 మద్యం బాటిళ్లు స్వాధీనం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**పోరుమామిళ్ల పట్టణం స్థానిక ఆర్టిసి బస్టాండ్ నందు మంగళవారం పోరుమామిళ్ల మండలం ఎల్లవపల్లె గ్రామానికి చెందిన చిన్న కృష్ణమ్మ అను మహిళ 25 మద్యం బాటిల్ లు కలిగి ఉండగా, పోరుమామిళ్ల ఎస్సై మల్లికార్జున్ రెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు ఆమె వద్ద నుండి మద్యం బాటిల్ లు స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్‌లు ఉన్నారు.

# తైక్వాండోలో దూసుకుపోతున్న రేశ్వంత్ రాజు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**నేటి యువత, విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలోనూ రాణిస్తూ తమ ప్రతిభ చాటుకుంటున్నారు. ఆధునిక పోటీ ప్రపంచంలో చదువు ఒక్కటే సరిపోదని, ఇతర కళలు, క్రీడల్లోను రాణించినప్పుడే తమ పిల్లలు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని తల్లిదండ్రులు కూడా ఆలోచిస్తున్నారు. అదే కోవకు చెందిన రాజంపేట పట్టణంలోని విద్యుత్ నగర్‌లో నివాసం ఉంటున్న పద్మావతమ్మ, చంద్రశేఖర్ రాజుల కుమారుడు రేశ్వంత్ రాజు స్థానిక రెయిన్బో పాఠశాలలో ఆరవ తరగతి చదువుతూ ఒలంపిక్ యుద్ధ క్రీడ అయిన తైక్వాండోలో రాణిస్తూ తన ప్రతిభను చాటుకుంటున్నాడు. మాస్టర్ బి.సునీల్ స్థాపించిన ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు గత ఏడాదిగా శిక్షణ పొందుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని పతకాలు సాధిస్తున్నాడు. విశేష నైపుణ్యం కనబరిచి ప్రత్యర్థులను మట్టి కరిపిస్తున్నాడు. 2023 అక్టోబర్ 29వ తేదీన కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించాడు. అలాగే, గత ఏడాది డిసెంబర్ 9 మరియు 10వ తేదీలలో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని రజక పతకం సాధించాడు. ఇదే కాక డివిజన్, జిల్లా స్థాయి పోటీలలో పలుమార్లు పతకాలు సాధించి ఎందరో పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

**అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం**

తల్లిదండ్రుల ప్రోత్సాహం, మాస్టర్ సహకారంతో మరింత కఠోర శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే నా ప్రధాన లక్ష్యం. మార్షల్ ఆర్ట్స్ సాధన వలన నా శరీరం తేలిక అవడంతో పాటు, చదువులోనూ సక్రమమైన ఏకాగ్రత కుదిరి రాణించగలుగుతున్నాను.

# గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై విజయవంతంగా ముగిసిన శిక్షణా

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి) తయారు చేయుట కొరకు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి వారి ఆద్వర్యము.లో జిల్లా స్థాయిలో జిల్లా అధికారులకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, విస్తరణాధికారులకు, అను బంధ శాఖల మండల స్థాయి అధికారులకు 09.01.2024 నుండి 10.01.2024 వరకు రెండు రోజులు శిక్షణా కార్యక్రమంలో భాగంగా, మొదటిరోజు శిక్షణా కార్యక్రమం రాయచోటి లోని భాస్కర ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా స్థాయి అధికారులు అయిన పి డి – డిఆర్‌డిఏ, సప్లీస్ వారు, ఎస్ఈ ఆర్ డబ్లుఎస్, డిడి – సోషల్ వెల్ఫేర్, డి టి ఓ, బి సి వెల్ఫేర్ అధికారి, డిఎల్‌పిఓలు, డివిసిఒనల్ అధికారులు, ఏంపిడిఓ కార్యాలయ అధికారులు, పిఆర్ ఆర్‌డి అధికారి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అస్సిస్తంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు మరియు రిసోర్స్ పర్సన్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**

పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లోని ఆర్ అండ్ బి భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 14లక్షల వ్యయంతో మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ 23 లక్షల వ్యయం అయ్యే ఈ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 14 శాతం లెస్‌తో టెండర్ వేశారని వివరించారు. గత పాలకుల హయాంలో అపరిష్కృతంగా వున్న భగత్ సింగ్ కాలనీ కాల్వల సమస్య, హౌసింగ్ బోర్డు పెద్దమ్మ దేవాలయం వద్ద నీరు నిలిచే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించామన్నారు. ఆర్ అండ్ బిని ఆధునీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహ రెడ్డి, ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, ఆర్పీసిపి మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గండి క్షేత్ర పాలకమండలి పదవి వీడ్కోలు కార్యక్రమం

**చక్రాయ పేట మేజర్ న్యూస్:** చక్రాయ పేట మండలం శ్రీవీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో బుధవారం గండి క్షేత్రం పాలక మండలి పదవీ కాలము గడువు పూర్తయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ మరియు సభ్యులు ఈశ్వర రెడ్డి, రామాంజుల రెడ్డి, మునెమ్మ, శోభ, రెడ్డయ్య,ఆలయ ప్రధాన అర్చకులు మరియు ఎక్స్అఫిషియో మెంబర్ కేసరి స్వామిని ఘనంగా సన్మానించడం జరిగింది. వక్తలు వారి వారి అనుభవాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, ముఖ్య అర్చకులు రాజ గోపాలాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో చైర్మెన్ మరియు పాలక మండలి సభ్యుల సహాయ సహకారాలను కొనియాడారు.

## రూ.1.05 లక్షల నిత్యవసర సరుకులు పంపిణీ



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** రెండు నెలలుగా జీతాలు అందక ఇబ్బంది పడుతున్న బి.కొత్తకోట మండల విద్యాశాఖ కార్యాలయంలో ని సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి సంక్రాంతి కానుకగా రూ.1.05 లక్షల విలువైన నిత్యావసర వస్తువు లను పంపిణీ చేశారు. స్థానిక సర్వశిక్షా అభియాన్ సిబ్బంది, సీఆర్పి లు నెల రోజులుగా తమ సమస్యలు పరిస్కారం కోసం సమ్మె చేస్తున్నారు. మండలంలోని ఉపాధ్యాయుల సంఘాల నాయకులు, మండలం లోని అన్ని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు తమవంతు సాయంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరి నుంచి అందిన రూ.1.05 లక్ష ల నగదుతో 18 రకాల నిత్యావసర సరుకులను కొనుగోలు చేసి 10 మంది సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి సంక్రాంతి కానుకగా మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద జరిగిన ప్రత్యేక సమావేశంలో అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఇఓ లు రెడ్డి శేఖర్, బీమేశ్వరాచారి మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి ఇంటి సరుకులను అందచేసి తమ ఉదారతను చాటుకున్న ఉపాధ్యాయులను అభినందించారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు భాస్కర్ రెడ్డి, నిలేష్, మాట్లాడుతూ తాము సూచించిన వెంటనే స్పందించి తమ దాతృత్వాన్ని చాటుకున్న మండలంలోని ఉపాధ్యాయుల అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సరుకులు అందుకున్న సర్వశిక్షా అభియాన్ సిబ్బంది మాట్లాడుతూ తమ పట్ల ప్రేమాభిమానాలతో తమకు సహాయం అందించిన ఉపాధ్యాయులు అందరికి రుణపడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సస్య రక్షణ పద్ధతుల పాటించడం వల్ల అధిక లాభాలు

**సిద్దవటం మేజర్ న్యూస్:** వ్యవసాయశాఖ అధికారుల సూచనలతో రైతులు సస్య రక్షణ పద్ధతుల పాటించడం వల్ల అధిక లాభాలు పొందవచ్చునని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు తెలిపారు. మండలంలోని బొగ్గిడివారిపల్లి రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రంలోని పలు రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో యూరియా 30 బస్తాలు ఉన్నాయని బస్తా ధర రూ.266.50 కావున యూరియా కావాల్సిన రైతు సోదరులు వెంటనే రైతు భరోసా కేంద్రంలో యూరియాను పొందాలన్నారు. బొగ్గిడివారిపల్లికు చెందిన శివరామిరెడ్డి మిరప తోటను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిగురు పూసిన పసుపు, తెలుపు పల్లాలు రసం పీల్చు పురుగుల నివారణకు ఎంతగానో దోహద పడతాయని సదరు రైతు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఏకరాకు ఖర్చు రూ.50 వేలు అయిందని లక్ష రూపాయలకు పైగా ఆదాయం వచ్చిందని సకాలంలో సస్య రక్షణ పద్ధతులు వ్యవసాయ అధికారుల ద్వారా అమలు చేయడంతోనే ఇది సాధ్యమైందని రైతు తెలిపారన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో వైయస్సార్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన 8 మంది తమ వైద్యానికి అయిన ఖర్చులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు12 లక్షల రూపాయల విలువగల చెక్కులను మంగళవారం ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అయ్యే ఖర్చులను అన్నీ ప్రభుత్వమే భరిస్తోందని, పేద ప్రజల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రసాద్ రెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, నీలపాల రాముడు, సాధు ప్రసాద్ పాల్గొన్నారు.







# అభినవ అంబేద్కర్ మన జగనన్న

### -మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్

**పులివెందుల మేజర్ న్యూస్:** 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ అంచలంచెలుగా ఎదిగి, స్వయంకృషితో పైకి వచ్చి, భారత రాజ్యాంగనిర్మాతగా,దళిత జనబాంధవుడిగా, నిమ్నవర్గాల ఆశాజ్యోతిగా అహర్నిశలు కృషిచేసి భారతదేశంలోని వెనుకబడిన, అట్టడుగు వర్గాలకు ఆత్మబంధువుగా అణగారిపోయిన వర్గాల గుండెచప్పుడుగా నిలిచారని, ఆయన స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి జగనన్న తాను చేపడుతున్న బడుగు, బలహీనవర్గాల, దళితుల, ఆదివాసీల సంక్షేమ కార్యక్రమాలతో వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం శ్రమించి, అభినవ అంబేద్కర్ గా పేరు తెచ్చుకున్నారని, జగనన్న ప్రభుత్వం 350 కోట్లరూపాయల ఖర్చుతో, విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న శుభసందర్భంగా రాష్ట్రంలో సామాజిక సాధికార సంకల్ప సమావేశాలు విజయవంతం కావాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లెపువరప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం బయమ్మతోట సచివాలయం, స్థానిక కౌన్సిలర్ కాంతమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని పుల్లారెడ్డిఆసుపత్రి సమీపంలోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార సంకల్పసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరప్రసాద్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం సామాజిక సాధికార మహాశిల్పానికి సంఘీభావంగా బ్యానర్పై అందరూ సంతకాలుచేసి జగనన్నకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ డేరంగుల చంద్రమౌళి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు కాంతమ్మ, కిరణ్, ఖాదర్ బాషా, వైఎస్ఆర్సిపి నాయకులు సుభాష్ చంద్రబోస్, చలపతి, సంపత్ ,శేఖర్, శ్రీరాములు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాదయాత్రకు 5 సంవత్సరాలు పూర్తి - ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైసీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ మోహన్ రెడ్డి అకుంఠిత దీక్షతో జగన్ చేసిన పాదయాత్రకు 5 సంవత్సరాలు పూర్తయిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. జగన్ ప్రజా సంకల్ప పాద యాత్ర చేసి పూర్తి చేసుకుని 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని రాచమల్లు వారి రాజన్న భోజన కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్రం లో మార్పును తీసుకురావాలని గొప్ప మనసుతో ఆలోచన చేసి పాదయాత్ర చేసిన మహనీయుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అనేక కష్టాలను భరించి, సుదీర్ఘ కాలం జైలులో గడిపి, పలు రకాల పార్టీల కుట్రలు తట్టుకొని ఓర్పు, దీక్ష, నిబద్ధతతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని, నూతన తరం నాయకులు వినూత్న ఆలోచనలతో పాదయాత్ర చేశారని వివరించారు. ఆ పాదయాత్ర ప్రపంచంలో గొప్ప పాదయాత్ర అని చెప్పుకోవచ్చని, ఇడుపుల పాయ నుండి ఇచ్చాపురం వరుకు జరిగిన ఈ యాత్ర లోకేష్ పాదయాత్రలా సాయంత్రం సమయంలో మాత్రమే జరగలేదని, ఎండా, వాన తట్టుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిందని వివరించారు. వైసీపీ 2019 లో అధికారం లోకి వస్తుందని, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని జగన్ చెప్పాడని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ పేదవారికి ఉపయోగ పడి అందరికీ మంచి చేసిన ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అని కొనియాడారు. పేదరికానికి నిర్మీలనకు, విద్యా, వైద్యం విషయంలో వినూత్న మార్పులు తీసికొని వచ్చిన ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వం అని వివరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారం లోకి వస్తుందని చంద్ర బాబు నాయుడు కు తెలుసని, కానీ చంద్ర బాబు నాయుడు కేవలం వైసీపీ ప్రభుత్వంపై అసత్య ప్రచారం, ఆశలు కల్పించడం, అందరితో పొత్తు పెట్టుకొని ముందుకు రావడమే అతని నైజమన్నారు. వాటిని తిప్పి కొట్టి జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్టు 175 వచ్చేందుకు వైసీపీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహ రెడ్డి, ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, ఆర్పీసిప మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో జరిగిన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి చారిత్రక పాదయాత్ర "ప్రజా సంకల్ప యాత్ర" పూర్తి అయి నేటికీ ఐదేళ్లు అయిన సందర్భంగా జిల్లా కేంద్రమైన కడప నగరంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ కేక్ కటింగ్ చేసి అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మరికొద్ది రోజుల్లో జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనం ఆహ్వానానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పులి సునీల్ కుమార్, బంగారు నాగయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## భావితరాల భవిష్యత్తుకు చంద్రబాబు మార్గదర్శకుడు

### -బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బీటెక్ రవి

**పులివెందుల, మేజర్న్యూస్:** భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో చంద్రబాబు మార్గదర్శకుడని పులివెందుల తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని టీడీపి నాయకులక,కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఆఫీస్ నుండి టీడీపీ పార్టీ ఆఫీస్ వరకు ప్రచారం నిర్వహిస్తూ జగన్మోహన్ రెడ్డి అయోమయ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని భావితరాలకు మంచి బాటను మంచిని భవిష్యత్తును నిర్మించాలంటే అది చంద్రబాబు ద్వారానే సాధ్యమవుతుందని కావున రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేపు నాయకులు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, కొరియర్ ప్రసాద్, నల్ల గారి భాస్కర్ రెడ్డి, నాగరాజు, మహబూబ్ బాషా మరియు ఇతర తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లింగాల మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం





**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రికెట్ ఆడించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్డీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ఈ ఆటల పోటీల్లో ఆడడంవల్ల ఆడేవారికి ఉల్లాసంగా ఉత్సాహంగా ఎంతో యాక్టివ్‌గా పనిచేస్తారని ఇలా ఆడటం వల్ల ఒక వ్యాయామం చేయడం లాగా ఉంటుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి ఆర్డీవో వెంకటేశ్వర్లు కూడా క్రికెట్ బ్యాటింగ్ పట్టి ఆడడం బౌలింగ్ వేయడం జరిగింది అలాగే ఎంపీడీవో సురేంద్రనాథ్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన వారికి కప్పులు అక్కడ భోజన సదుపాయాలు అన్నీ కూడా ఎంపీడీవో సురేంద్రనాథ్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కొరకు చేయడం మంచి కార్యక్రమం అని అలాగే ఇప్పటిలో తల్లిదండ్రులను గుర్తుపెట్టుకుని ఇలా చేయడం ఎంతో సంతోషకరమని ఎంపీడీవో సురేంద్రనాథ్‌ని ఆర్డీవో వెంకటేశ్వర్లు ఎంపీడీవో సురేంద్రనాథ్‌నుపొగిడారు. అలాగే ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రలో ముందస్తుగా ఫ్రెండ్లీ మ్యాచ్ జరిపిన ఎంపీడీవో సురేంద్రనాథ్, టీము ఎమ్మార్వో లక్ష్మీనారా యణ, టీము,ఎస్సై రవికుమార్, టీము,పొలిటికల్ లీడర్స్ టీము,కలిసి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం 10వ తేదీ జరగాల్సినది ముందస్తుగా 9వ తేదీ జరిపిం చడం జరిగిందన్నారు. అలాగే ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆర్డీవోవెంకటేశ్వర్లనుశాలువా కప్పి సన్మానించారు. ఈ క్రికెట్ టీంలో నాలుగు చెట్లు పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుండి మ్యాచ్ జరిగింది. ఫస్ట్ మ్యాచ్ లో పోలీస్ సిబ్బంది 10 ఓవర్లకు 140 కొట్టగా, ప్రజా ప్రతినిధులు టీం 10 ఓవర్లకు 112 కొట్టి ఓడిపోయారు. ఎంపీడీవో టీం 118 కొట్టగా మరల ఎమ్మార్వో టీం 10 ఓవర్లకు 70కొట్టారు. అనంతరం ముందు గెలిచిన పోలీస్ సిబ్బంది టీంకువెనుకగెలిచిన ఎంపీడీవో టీం అడగా పోలీస్ సిబ్బంది ఫస్ట్ బ్యాటింగ్ ఆడగా 10 ఓవర్లకు 64 కొట్టారు, మరల ఎంపీడీవో టీం 10 ఓవర్లకు 10 బాల్లు మిగిలించి 65 కొట్టి విజయం సాధించారు. గెలిచిన వారికి ఎంపీడీవో సురేంద్రనాథ్‌చేతుల మీదుగాకప్పు బహుకరించారు. లింగాల మండలంలో అక్కడ ఆడిన వారు ,చూసేవారు,ఎంతో ఆనందంగా ఉత్సాహంగాతిలకించారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్న ప్రసాద వితరణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం అల్లాడు పల్లె గ్రామానికి “ఇంద్రప్రస్థ డెవలపర్స్” వెంచర్ అధినేత “పెరుగు నారాయణ యాదవ్’ ఆర్థిక సహాయంతో మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నకు ఆరోగ్య పరీక్షలు నిమిత్తం వచ్చు గర్భిణీ మహిళలకు రోగులకు “మాత అన్న ప్రసాద వితరణ” కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాత “పెరుగు నారాయణ యాదవ్” మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అందులోను గర్భిణీ స్త్రీలకు రోగులకు అన్నదానం చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత “పెరుగు నారాయణ యాదవ్”ను సామాజిక ఆరోగ్య కేంద్రం సూ పర్నెంట్ “డాక్టర్ కరీముల్లా” వారి సిబ్బంది శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పెరుగు నారాయణ యాదవ్, గుత్తి వీర కిషోర్ యాదవ్, పాపన రాజ శేఖర్ రెడ్డి, వాగ్గాడం శివ శంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, సామాజిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ సిబ్బంది లు పాల్గొన్నారు.

# చిన్నమండెంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలంలోని చాకి బండ పీహెచ్సీ పరిధిలోని వండాడి గ్రామములో జగనన్న సురక్ష మెడికల్ క్యాంప్ మంగళవారం సర్పంచ్ ముజఱ్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు కొన్నాడు గ్రామం ప్రజలు గొల్లంబేడు కొత్తపల్లి మల్లూరు గ్రామ పంచాయతీల గల పేషెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ అనారోగ్యాన్ని డాక్టర్ రియాజ్. డాక్టర్ రఫీ ఉల్లా బేగ్. స్పెషలిస్ట్ డాక్టర్ నరేష్. డాక్టర్ మౌనిక తదితరులు డాక్టర్లు ఈ మెడికల్ క్యాంపులో పాల్గొని పేషెంట్లను ఆరోగ్యాన్ని పరిశీలించి వారికి రక్త పరీక్షలు బీపీ షుగర్ లాంటి వ్యాధు లకు మందులు ఇంజక్షన్లు లాంటివి సరఫరా చేసినట్లు డాక్టర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లతోపాటు ఎంపీడీవో దివ్య సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొని మెడికల్ క్యాంపును జయప్రదం చేసినట్లు డాక్టర్లు తెలిపారు



# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక నియోజకవర్గం బంక చిన్నయ పల్లె, సాయి రాజేశ్వరి కాలనీ, కొత్తపల్లి పంచాయతీ టిడిపి ఇంచార్జి జి.వి. ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన ప్రవీణ్ రెడ్డి భార్య మౌనిక, అక్క హరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ నెంబర్ ఇస్మాయిల్, మాజీ కౌన్సిలర్ సూర్యనారాయణరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, హోటల్ మధు,మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రమాజి ఓబులేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ చాంద్ బి, జనసేన ప్రసాద్, కసాయిరెడ్డి,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి ఘోస్ మొహిద్దిన్ నందమూరి షరీఫ్, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్య నేటి దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణోత్సవం

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ - నిత్యం ప్రజాదరణ పొందుతూ పాఠకులలో ఉత్సాహాన్ని కల్పిస్తున్నసూర్య నేటి దినపత్రిక



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** నిత్యం ప్రజాదరణ పొందుతూపాఠకులలోఉత్సాహాన్ని కల్పిస్తున్నసూర్య నేటి దినపత్రికసూర్య క్యాలెండరను మంగళవారం మైదుకూరు నియోజకవర్గంలోని వనిపెంట రోడ్‌లో ఉన్నటు వంటి నీళ్లస్వామి గ్రామం, పూసయ్య ఆశ్రమం, ధరణి తిమ్మాయపల్లె గ్రామంలో వెలసి నటువంటి ఓం దిగంబర అవధూత కొండయ్య స్వామి దివ్యమైన ఆశీస్సులతో సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్నును స్వామివారి చేతుల మీదుగా స్వామివారి శిష్యులతో వెంకటాపురం గ్రామానికి చెందిన సాయంకాల విలేకర్ రాయల్ వ్యాపారాల వెంకట సుబ్బయ్య, కేసిలింగయ పల్లె గ్రామానికి చెందిన పసల సంటయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఓంఅవధూతకొండయ్య స్వామిక్యాలెండర్లను పరిశీలించి స్వామివారు శుభసూచికంగా నవ్వుతూ శుభం కలుగుగాక అని శుభాశీ స్సులు అందివ్వడం జరిగింది.

# సూర్య క్యాలెండర్ రూపకల్పన బాగుంది

## ఆవిష్కరించిన ఏడి వేణుగోపాల్ రెడ్డి



నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఏడి వేణుగోపాల్‌రెడ్డి

**కడప మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ పాఠకులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో రూపొందించారని కడప జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అన్నారు మంగళవారం 2024 క్యాలెండర్ను జెసి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది క్యాలెండర్ను పెద్ద సైజులో చక్కగా డిజైన్ చేశారన్నారు. జిల్లా సమాచార అధికారి వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా కూడా ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది టిడిపి సీనియర్ నాయకులు అమీర్ బాబు కూడా క్యాలెండర్ను ఆవిష్కరించి ఇంత చక్కటి క్యాలెండర్ను అందించిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు నేటి దినపత్రిక సూర్య మంచివార్తకథనాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఆడిటర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించి టిడిపి నాయకుడు అమీర్‌బాబు

# రాయలసీమ క్రికెట్ టోర్నమెంట్ విజేత ప్రొద్దుటూరు జట్టు




**జమ్మలమడుగు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక ముద్దనూరు రహదారిలోని పిఆర్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన రాయలసీమ క్రికెట్ టోర్నమెంట్లో ప్రొద్దుటూరు జట్టు విజేతగా నిలిచింది. గత నెల 22 నుంచి నిర్వహించిన ఈ పోటీల్లో రాయలసీమ వ్యాప్తంగా సుమారు 36 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో మొదటి బహుమతి ప్రొద్దుటూరుకు చెందిన సుభాష్ చెట్టు, తమ రెండో బహుమతి జమ్మలమడుగు 30ం జట్లు గెలిచాయి. మొదటి బహుమతి అందుకున్న క్రీడాకారులకు దాత ఎన్ ఆర్ రాజు రూ.30,000 నగదు ప్రధానం చేశారు. కార్యక్రమంలో నాగేంద్ర, టోర్నమెంట్ నిర్వాహకులు కృష్ణమూర్తి, సతీష్, అఫ్జల్, మనోహర్, ఫైజల్, ఈ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం...

## జడ్పిటిసి మోహన్ రెడ్డి

**ములకలచెరువు,మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండలంలోని కదిరి నాథుని కోట గ్రామంలో మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జడ్పిటిసి మోహన్ రెడ్డి, ఎంపీపీ సాయిలీల ఉమా మహేష్,మండల కన్వీనర్ మాధవరెడ్డి, ఎంపీడీవో పోలప్ప,స్థానిక సర్పంచ్ శంకర్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు సిద్ధారెడ్డి ,ప్రత్యేక అధికారి, నిపుణులు డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఏయే వ్యాధులతో బాధపడుతున్నారో తెలుసుకొని వారికి మెరుగైన - వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సర్పం చులు, ఎం పీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ మదనపల్లె ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

### – అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో దిగువపల్లి సచివాలయం పరిధిలో బోయకొండ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణి చేశారు. ఉచిత కంటి స్క్రీనింగ్ పరీక్షలకు 49 మంది హాజరయ్యారు. వీరిలో కంటిలో శుక్లం వున్న 19 మందిని గుర్తించి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. అలాగే మరో 15 మందికి కంటి అద్దాలు అందజేశారు. మరో 9 మందికి కంటి జాగ్రతలపై వైద్యులు సూచనలు అందించారు. మదనపల్లె లయన్స్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో జి.సోని,సర్పంచ్ కె.రమణ,కార్పొరేషన్ డైరెక్టర్ జి.గంగిరెడ్డి,ఎంపీటీసీల సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో డాక్టర్ టి.నివేదిత కంటి వైద్య నిపుణులు,లయన్స్ కంటి హాస్పిటల్ టెక్నీషియన్లు,సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించారు. శస్త్రచికిత్సలకు ఎంపిక చేసిన వారికి మదనపల్లి లయన్స్‌కంటిఆసుపత్రినందుక్యాటరాక్ట్‌సర్జరీలునిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిసిఎస్‌పిఆర్ఓ లయన్ ఎడిసిఎస్ మరియు పిఆర్ఓ జి.గౌతమ్ రెడ్డి,లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మెన్ లయన్ డాక్టర్ బోడేపాటి భాస్కర్ నాయుడు డైరెక్టర్లు,లయన్స్ కంటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లవైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలోవిద్యార్థివిభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం క్యాలెండర్ ను ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌రాజగోపాల్‌రెడ్డి సుందరామ్‌రెడ్డి , పూత శ్రీరాములు , జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి చాపాటి సాయి నారాయణ రెడ్డి విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహ సంతకాల సేకరణ



**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరులోని గ్రామ సచివాలయము నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ విగ్రహ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో తొండూరు గ్రామ సర్పంచ్ చింతలూరి రాజేశ్వరి మొదటి సంతకంతో ప్రారంభించారు అలాగే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు ఎస్వీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొని సంతకాలు చేయడమైనది. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు బహుమతులు ప్రదానం

### – బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణ మూర్తి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వక్తృత్వ,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన బాలికలకు మంగళవారం బహుజన సేన ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీచందు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి ఆధునిక భారతదేశ చరిత్రలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంస్కర్త,సమాజ రూపశిల్పి, సావిత్రి బాయి పూలే గూర్చి తెలుపుతూ ఆమె మార్గం,ఆశయాలు,భావాలు నేటి బాలికలకు మార్గదర్శకత్వమన్నారు. అదేవిధంగా ఫాతిమా షేక్ మొదటి మస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా 1850లో పూనాలో తన ఇంటిని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలకి ఇచ్చి అణగారిన వర్గాల చదువుకు కృషి చేశారని కొనియాడారు. మొదటి ముస్లింసంఘసంస్కర్త,ఉపాధ్యాయురాలిగా ఫాతిమా సేవలందించారన్నారు. కులరహితసమాజం కోసం, శ్రీవిద్యకోసం పాట్నా,కలకత్తా, దేశంలో అనేక ప్రాంతాలలోఫాతిమాకృషి చేసినట్లు ఆయనవెల్లడించారు. ఇందులో భాగంగా ఫాతిమాకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలోబహుజనసేన కార్యదర్శిఆనంద్,రాఘవేంద్రయాదవ్,రమేష్, గంగాధర్,వెంకట్‌అధ్యా పకులు,విద్యారులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె. నాగరాజు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోనిచాపాడు మండలంలోని వెదురూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం వెదురూరు సచివాలయంలో జరిగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసు ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష( రెండు) కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయన వైద్యధికారులకు, వైద్య సిబ్బందికి, సచివాలయం సిబ్బందికి, ప్రజలకు తెలియజేశారు. ప్రజలు క్యాంపు నకు వచ్చినప్పుడు వారికి వైద్య పరంగా ఏమేమి అవసరమో తెలుసుకొని వారిని స్పెషలిస్ట్ డాక్టర్లు కు చూపించి చికిత్స అందించాలని ఆయన సిబ్బందికి సూచ నలు సలహాలు ఇచ్చారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో మంచాన ఉన్న రోగుల గృహ సందర్శన, అంగన్వాడీ కేంద్రం సందర్శన, పాఠశాలలో వైద్య కార్యక్రమం, ప్రసూతి ఆరోగ్య సంరక్షణ సేవలు, బాలింతలు ఆరోగ్య సేవలు రక్తహీనత పరీక్షలు మరియు చికిత్సలు, అసంక్రమిత వ్యాధులకు చికిత్సలు, అలాగే ఈ కార్యక్రమం లో బిపి, షుగర్, టీబీ వ్యాధులకు, వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ, వై ఎస్ ఆర్ ఆసరా,వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ, వైఎస్ ఆర్ కంటి వెలుగు,108అంబులెన్సు సేవలు, ఫ్యామిలీ డాక్టర్ 104 సేవలు, వైఎస్ఆర్‌విలేజ్‌హెల్త్‌క్లినిక్స్, డాక్టర్ చదువుల సాకరానికి వైద్య కళాశాలాలు, వైద్యశాఖలోనియమకాలు మొదలైన కార్యక్రమంలు జరుగుతు న్నాయన్నారు. జాస్ కార్యక్రమంను గురించి డాక్టర్ నాగరాజు డాక్టర్ లను, వైద్య సిబ్బందినీ వారి సేవలను కొనియాడారు. జిల్లా వైద్యాధికారి వెంట జిల్లా ఎపిడమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్, ఆరోగ్య విస్తరణ అధికారి కెఎస్ వి ప్రసాద్,వచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు మధుసూదన్, షాజిద్ బాషా, డాక్టర్ కావ్య మాధురి, ఓబులేసు, మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు, కంటి వైద్యుడు కె.జే రఘు రామిరెడ్డి,సిహెచ్ ఓ మహాదేవ్ యాదవ్,ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, ఆశ నోడల్ అధికారి సుకన్య,సచివాలయం సెక్రటరీ ప్రతాప్ రెడ్డి,హెల్త్‌అసిస్టెంట్‌రమేష్, యంఎల్ హెచ్‌పిలు,ఏయన్‌యంలు,ఆశాకార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌లో భాగస్వాములు కావాలి

### జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి.రంగ జనార్ధన్



**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్– 2047లో భాగంగా జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జేఎన్టీయూ అనంతపురం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి రంగ జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్– 2047 లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం అనే అంశంపై అవగాహన కల్పించారు". కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి మాట్లాడుతూ "డిసెంబర్11,2023న,మనప్రధాని 'విక్షిత్‌భారత్ ఏ2047' ప్రచార పతాకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు, ఇది 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ఉంది. ఈ సందర్భంగా జాన్ ఎఫ్. కెన్నెడీ యొక్క ఉత్తేజకరమైన మాటలను గుర్తు చేసుకున్నారు"."మీ దేశం మీ కోసం ఏమి చేయగలదని అడగకండి – మీదేశంకోసం మీరు ఏమి చేయగలరో అడగండి." అని అన్నారు. ఈ ర్యాలీలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ఎం.సూర్య నారాయణరెడ్డి, ఎన్.ఎస్.ఎస్. ఇంచార్జ్ ప్రొఫెసర్ కే. శేష మహేశ్వరమ్మ, వివిధ డిపార్ట్మెంట్లవిభాగాధిపతులు,అధ్యాపక, అధ్యాపకేతరసిబ్బంది,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వై కోట పడి పూజలో పాల్గొన్న పంతగాని

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఒబులవారిపల్లి మండలంలో వై కోట గ్రామస్థుల ఆహ్వానుసరించి, వారి కోరిక మేరకు శ్రీ అయ్యప్ప స్వాముల పడిపుజలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ పూజను భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామిని పూజించి, అలంకార ప్రాయంగా అలంకరణ చేసి భక్తి గీతాలు తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్ , మాజీ మార్కెట్‌కమిటీడైరెక్టర్,దళితనాయకులు కూని చంద్రయ్య, టిడిపి నాయకులు కస్తూరి దినేష్ నాయుడు హరి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరాశ్రాయులకు అన్నదానం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణానికి చెందిన మాచనూరు రాఘవయ్య వసంత లక్ష్మి దంపతుల కుమారుడు డాక్టర్ మాచనూరు రవితేజ ఏఆర్ఎస్ సైంటిస్ట్( వ్యవసాయ శాస్త్రవేత్త) పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ లో, కొత్త సాయిబాబా ఆలయంలో, ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉన్నటువంటి నిరాశ్రాయులకు, ఏ ఆధారం లేని పెదాలకు మంగళవారం మధ్యాహ్నం భోజనంతో పాటు, స్వీట్, పండు వారికి అందించారు. వారు అందరు డాక్టర్ మాచనూరు రవితేజ కు వారి దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమం నేస్తంసేవసంస్థకోగటంకొండారెడ్డి, ఉపేంద్ర కుమార్ చిన్నకేశవరెడ్డి, వెంకటేష్ ల సహాయ సహకారంతో అందించినట్లు నిర్వాహకులు మాచనూరు వసంత లక్ష్మి,గోశెట్టి రాజేంద్ర,రామ కార్తిక్,గోశెట్టి వెంకట సాయి, తెలియజేశారు.

# బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా



**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు నియోజకవర్గం లోని బి.మఠం మండలం నరసన్నపల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ ఇంటి ంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటింటి కీ వెళ్లి అక్కచెల్లమ్మలను,ప్రజలను కలసి బాబు ప్రకటించిన మ్యాని పోస్ట్ లోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినది.కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లా లోఆర్టీసిలోఉచితప్రయాణం,చదువుకునేపిల్లలకు ఒక్కరికీ 15 వేలు,నిరుద్యోగ భృతి 3 వేలు,మహిళకు నెలకు 15 వందలు, రైతులకు సంవత్సరానికి 20 వేలుతదితరపథకాలనుప్రచారంచేశారు.మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తో పాటు తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పుట్టగొడుగుల నిల్వ పద్ధతులపై అవగాహన సదస్సు..




**కడప మేజర్‌న్యూస్ :** పుట్టగొడుగుల పెంపకం వాటి నిలువ పద్ధతులపై విద్యార్థినిలకు అవగాహన సదస్సును నిర్వహించారు మంగళవారం కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన సదస్సులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జి డి సి డాక్టర్ ఎం వి సురేష్ బాబు పాల్గొన్నారు పుట్టగొడుగుల తాత్కాలిక దీర్ఘకాలిక నిలువలపై వివరించారు అంతేకాకుండా పుట్టగొడుగులను అధిక ఆదాయంతో మార్కెటింగ్ చేయవచ్చని తెలిపారు పంట కోతకు వచ్చిన పుట్టగొడుగులను అమ్మకాలు లేని సమయంలో చేయవలసిన పద్ధతులను వివరించారు ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి సుబ్రహ్మణ్యం డాక్టర్ పి గురువిరెడ్డి వయసు ప్రిన్సిపల్ నాగముని రెడ్డి కోఆర్డినేటర్ సభ్యులు నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు




# సరస్వతి విద్యా మందిరంలో సంక్రాంతి సంబరాలు



**పులివెందుల మేజర్‌న్యూస్** : పులివెందుల లోని శ్రీ సరస్వతి విద్యా మందిరం మెయిన్ స్కూల్ బ్రాంచ్ ఎస్ఎస్‌విఎం కిడ్స్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. ఇందులో కమిటీ వారు వారి సతీమణులతో సహా పాల్గొన్నారు.మొదటగా ప్రార్థనతో మొదలై తర్వాత పిల్లల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలుచేయించడంజరిగింది.ఇందులోకోలాటం,చెక్కభజన, భోగిపండ్ల కార్యక్రమము,భోగిమంటలు,గాలిపటాలు ఎగుం`వేయడం పిల్లలకి ముగ్గుల పోటీలునిర్వహించిబహుమతుల వితరణ కూడా జరిగింది. పిల్లలు హరిదాసు ,రైతులవేషధారణలో వచ్చారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిరం అధ్యాపకురాలు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# వైయస్సార్ భీమా- కుటుంబానికి రక్ష

### కౌన్సిలర్ విజయ నాయుడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసు కొచ్చినటువంటి నవరత్నాల్లో భాగంగా వైయస్సార్ భీమా కుటుంబానికి రక్షగా నిలుస్తుందని పులివెందుల 14వ వార్డు కౌన్సిలర్ విజయ నాయుడు పేర్కొన్నారు. వివరాలకు వెళితేపులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి కష్ట కాలంలోవైఎస్ఆర్ బీమా కింద లక్ష రూపాయలు ప్రభుత్వం నుంచి సహాయమందునుంది, లక్ష రూపా యల నుంచి పదివేల రూపాయలు కర్మకాండలకు మృతిని కుటుంబానికి ప్రభుత్వం తరపున అందజేసిన కౌన్సిలర్ ఆలమూరు విజయకుమార్ నాయుడు వెల్ఫేర్ విజయభాస్కర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు...

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లోని స్థానిక సెయింట్ ఆంటోనిస్ ఇంగ్లీష్ మీడి యం, ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను, పాఠశాల ఫౌండర్ చిత్త,బాలిరెడ్డి పాఠశాల కరస్పాండెంట్ చిత్త, రాజశేఖర్ రెడ్డి, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనం తరం పాఠశాల, అధ్యాపక బృందం విద్యార్థులు భోగి మంటను వేసి, దానికి చుట్టూ గొబ్బిల్లు తట్టి ఆనం దాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరములో మొదటి పండుగ అయిన



సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకుంటారని, ఈ పండుగకు ప్రతి ఒక్కరు వారి సొంత గ్రామాలకు చేరుకొని, కొత్త అల్లుళ్లతో, పండుగలు ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.

అలాగే మన పాఠశాలలో కుల మతాలకతీతంగా అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు పాఠశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందాన్ని అభినం దించారు. అనంతరం చిన్నారులు గంగిరెద్దులు, హరిదాసు, వేషధారణలో పలువురిని ఆనందిం పజేశారు. తెలుగు సంప్రదాయ పద్ధతిలో సంక్రా ంతి సంబరాలను, వివిధ వేషధారణలలో, కోలా టం,భజన, మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలతో ఈనాటికార్యక్రమాన్నివిజయవంతం చేశారు. కార్య క్రమంలోపాఠశాలప్రిన్సిపల్‌చిత్తా ,ప్రభావతి ఉపా ధ్యాయినిఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్టీయు క్యాలెండర్‌లు ఆవిష్కరణ...

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయులు సంఘం (ఎస్టీ యు) నూతన సంవత్సరం క్యాలెండర్ లు ఎంఇఓ లు రెడ్డి శేఖర్, భీమేశ్వరాచారి చేతులు మీదుగా ఆవిష్కరించారు. మంగళవారం బి. కొత్తకోట నగర పంచా యతీ పరిధిలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఎస్టీ యు క్యాలెండర్ లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. నూతన సంవత్సరం క్యాలెండర్ లు డైరీలను అందరికి అంద చేశారు.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట మండల ఎస్టీ యు నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పాత్రికేయులకు సాయినాథ్ శర్మ ఆపన్నహస్తం

### ప్రతి ఒక్కరికి రూ 10 లక్షల విలువచేసే ప్రమాద బీమా – సాయన్నకు జర్నలిస్టుల కృతజ్ఞతలు

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణానికి చెందిన ప్రజా నాయకుడు, రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి, పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ నూతన సంవత్సర శుభాకాంక్షలతో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా మిత్రులకు , ఒక్కొక్కరికి రూ.10 లక్షల విలువచేసే ప్రమాద బీమా తన సొంత నిధులతో చేయిస్తున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లిన స్థానిక మీడియా సభ్యులతో ముచ్చటిస్తూ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ వారికి ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించారు. దీంతో కమలాపురం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాయన్నకు పాత్రికేయులు




ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై ప్రత్యేక దృష్టి సారించి తన సొంత నిధులతో సాయన్న తమకు రూ10 లక్షలు విలువచేసే ప్రమాద బీమా చేయిస్తుండటం అభినందనీయమన్నారు. అనం తరం సాయినాథ్ శర్మ మాట్లాడుతూ పాత్రికేయులు నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ సమస్యలను పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకు వస్తున్నారని అభినందించారు. తమ కుటుంబాలను కూడా వారు పట్టించుకోకుండా రాత్రింబవళ్లు ప్రజలతో మమేకమవుతుంటారని చెప్పారు. న్యూస్ కవరేజ్ నిమిత్తం వివిధ ప్రాంతాలకు తిరుగుతుంటారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులకు తన వంతుగా సహాయం అందించేందుకుఈనిర్ణయం తీసుకున్నట్లు వివరిం చారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ పరిధి లోని కమలాపురం, సికె దిన్నె, చెన్నూరు, వీఎన్ పల్లె,వల్లూరు,పెండ్లిమర్రి మండలాల పాత్రికే యులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు..

# ఇసుకనూతుపల్లిలో ఇంటింటా కాంగ్రెస్

**మదనపల్లి, మేజర్‌న్యూస్:** మదనపల్లె మండలం కొండమారి గ్రామపంచా యతీ పరిధిలోని ఇసుకనూతుపల్లిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీనీ ప్రధానమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ దేశం కోసం మహాత్మా గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశ నాయకులు ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించారని గతాన్ని గుర్తు చేసి వివరించారు. మన రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు శ్రేయస్కోరేది కాంగ్రెస్‌పార్టీ అని ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సింగం రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఏ ఇంటికెళ్లిన ప్రజలు కాంగ్రెస్‌పార్టీని ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు శ్రీరామరక్షని, ప్రజల అభిప్రాయాలు మాతో పంచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ ఈశ్వర్, జిల్లా ఎక్స్ మహిళ వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి, మహిళా నాయకురాలు సైదా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పవన్ పాల్గొన్నారు.



## కడప డిసిసి బ్యాంక్ సేవలు అమోఘం



**చిట్వేలి మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కడప జిల్లాలో డీసీసీ బ్యాంకు రైతుల పాలిట ఆపద్బాంధవులాగా పనిచేస్తుందని చెప్పడంలో సందేహమే లేదు రైతులకు రుణాలు ఇవ్వడంలో కానీ గోల్డ్ లోన్ ఇవ్వడంలో కానీ హౌసింగ్ లోన్ ఇవ్వడంలో డిసిసి బ్యాంక్ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ ప్రజలకి చాలా దగ్గరలో చెరువుగా పనిచేస్తుంది అని చెప్పడానికి గర్విస్తున్నామని చిట్వేలు డీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటరమణ తెలియజేశారు కడప జిల్లాలో డీసీసీ బ్యాంకు టర్నవర్ 3000 కోట్ల రూపాయల దాటినందున తమ కార్యాలయంలో కానీ డిసిసి బ్యాంకులో కాని పని చేసే సిబ్బంది కృషి వల్ల ఇది జరిగిందని ముఖ్యంగా ప్రతి ఒక్కరికి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు దాదాపు 191 వ సంవత్సరంలో ఏర్పడిన డిసిసి బ్యాంక్ నేటికీ భారతదేశ బ్యాంకులో చరిత్రలోనే చాలా పురాతనమైన భాగంగా అప్పటినుండి ప్రజలకు సేవలు అందిస్తూ ఎన్నో మైలురాయలను దాటిన మా బ్యాంకు ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని గోల్డ్ రన్ పది నిమిషాల్లో మా బ్యాంకులో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజల దగ్గరికి బ్యాంకు సేవలో అన్న రీతిలో వ్యవహరిస్తున్నామని హాయ్ రా తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిట్వేర్ డిసిసి బ్యాంక్ సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ విష్ణు చిట్వేల సహకార పరపతి సంఘం సీఈవో లింగం నాగభూషణం ఎక్స్ సీఈఓ యాదయ్య ఆఫీసు అటెండర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## అందరి ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష



**వేముల మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలఅందరి ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, వరుసగా రెండో సారి ప్రతి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లువైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు. వేముల మండలంలోని స్థానిక వి.కొత్తపల్లె గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం ఉదయం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్ని వేముల ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి,వైద్యాధికారి శరణ్య అధ్వర్యంలో చేపట్టారు, ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా వైకాపా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ చందా లీలావతి,సర్పంచ్ గంగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలంటీర్లు ఇంటింటికి వెళ్లి రోగులను గుర్తించి వారికి వైద్యం అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు, కంటి పరీక్షలు తదితర వైద్య చికిత్సలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. శిబిరంలో ముగ్గురు వైద్యులు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. ఈ శిబిరంలో 400మందికి వైద్య పరీక్షలు మందులను ఉచితంగా అందిం చడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను రోగులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీమల్‌రెడ్డి,వైద్యులుశరణ్య,ఆఫ్రిన, సిబ్బంది లక్ష్మీదేవి,అశ్విని, సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు శశికళ,నిత్య లక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ ఉమాపతి, వెల్ఫేర్‌అసిస్టెంట్ ఓబులేసు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇమామ్‌బాషా,సర్వేయర్ శివంజనేయ రెడ్డి,మహిళ పోలీస్‌వసంతలక్ష్మి, ఫీల్డ్‌అసిస్టంట్ రమణ రెడ్డి, వెటర్నరీ అసిస్టంట్ సాయి కుమార్, ఎంపీఈఓ లక్ష్మి దేవి వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

– టిడిపి నాయకుడు జయచంద్ర రెడ్డికి నారా లోకేష్ ఆదేశం...



నారా లోకేష్‌ను కలిసిన జయచంద్ర రెడ్డి, పారిశ్రామికవేత్త గిరిధర్ రెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమాలను తంబళ్లపల్లె నియోజక వర్గంలోని ప్రజల్లోకి వెళ్లాలని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు టీడిపి నేత దాసిరిపల్లి జయచంద్ర రెడ్డికి ఆదేశించారు. మంగ ళవారం అధిష్టానం ఆహ్వానంమేరకు హైదరాబాదులో నారా లోకేష్ ను జయ చంద్ర రెడ్డి కలవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూతంబళ్లపల్లె నియోజక వర్గంలో టిడిపిని ముందుండి నడిపించాలని ఆదేశిం చారని, నియోజక వర్గంలోనీ రాజకీయ అంశాలు, నెలకొన్న పరిస్థితులు గురించి చర్చించారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసు కొని పార్టీ కార్యక్రమాలను , మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లాలని జయచంద్ర రెడ్డినీ ఆదేశించారు. రానున్న ఎన్నికల్లో తంబళ్లపల్లె కోటపై టీడిపి జెండా ఎగురువేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. లోకేష్‌ని కలిసిన వారిలో జయ చంద్రారెడ్డితో పాటు పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి ఉన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## పనిచేయని ఉర్దూ అకాడమీ లైబ్రరీ....!

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది...



**కడప మేజర్ న్యూస్ :** స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న ఉర్దూ అకాడమీ లైబ్రరీ ఎప్పుడు చూసినా మూత వేసి ఉంటారని పాఠకులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న లైబ్రరీన్లు హాజరు కోసం వచ్చి వెళుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సక్రమంగా పనిచేయకుండానే జీతాలు తీసుకుం టున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైబ్రరీ ఎప్పుడు మూతపడిఉండడంతోపాఠకులువిద్యార్థులకు ఇబ్బందికరంగా మారుతుంది పాఠకులు లైబ్రరీకి వచ్చి వెళుతున్నట్లుగా వారే పేర్లు నమోదు చేసుకొని మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో అంద జేస్తున్నట్లు తెలిసింది మైనార్టీ సంక్షేమ అధికారి కూడా ఈ లైబ్రరీపై పరివేక్షణ చేయకుండానే విజయ వాడలోని హెడ్ ఆఫీస్ కు రిపోర్టర్లను పంపించడం జరుగుతుందనితెలుస్తోందిఈలైబ్రరీపైపర్యవేక్షణ లేకపోవ డంతోనేఇక్కడపనిచేస్తున్నసిబ్బంది ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తున్నారనిపాఠకులువాపోతు న్నారు ఇప్పటికైనాఉర్దూఅకాడమీలైబ్రరీ విద్యార్థులకు పాఠకులకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని కోరుతున్నారు

## ఏడు మంది జూదరులు అరెస్ట్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని రామేశ్వరం గ్రామ సమీపంలో మంగళవారం కంపచెట్లలో పేకాట ఆడుతున్న ఏడు మందిని అరెస్టు చేసినట్లు పోరుమామిళ్ళ ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 6410/-రూ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైతెలిపారు.ఎస్సై తో పాటుతన సిబ్బంది రవితేజ, బాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించినసాయినాథ్ శర్మ..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** 2024 నూతన సంవత్సరం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి డాక్టర్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆవిష్కరించారు, ప్రజల వద్దకు నిష్పక్షపాతంగా వాస్తవాలు తెలియజేసిది నేటి దినపత్రిక సూర్య అన్నారు, అనంతరం సూర్య దినపత్రిక సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటుబాలిరెడ్డిఅమర్నాథ్‌రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే రాచమల్లు ఫోన్ హ్యాకింగ్‌పై ఎస్పీ చర్యలు తీసుకోవాలి

### టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఫోన్ హ్యాకింగ్ జిల్లా ఎస్పీ సిద్ధార్ద్ కౌశల్ కు ఫిర్యాదు ఎమ్మెల్యే ఫిర్యాదు అందించారని, స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసు అధికారులు త్వరగా విచారణ చేపట్టి ఫోన్ హ్యాకింగ్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ జీవి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాచమల్లు ప్రసాద్ రెడ్డి అధికార పార్టీలో ఉంటూ అన్ని వ్యవస్థలనుతనగుప్పెట్లో పెట్టుకున్న వ్యక్తి యొక్క ఫోన్ హ్యాకింగ్ ఆస్ట్రేలియాలో హ్యాక్ చేశారంటూ పేర్కొనడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. ఫోన్ హ్యాకింగ్ వెనుక లోకేష్, ప్రవీణ్, వరద లు ఉన్నారని ఎమ్మెల్యే చెప్పడం వింతగా ఉందన్నారు. పైగా రూ.50 లక్షలు ఒప్పందం 25శాతం డబ్బులు కట్టారని చెప్పిన ఎమ్మెల్యే డబ్బులు కట్టిన వ్యక్తి పేరు ఎందుకు బహిర్గతం చేయలేదన్నారు. ఫోన్ హ్యాక్ చేసిన వారిని జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు త్వరగా విచారణ జరిపి హ్యాక్ చేసినవారిని శిక్షించాలని కోరారు.

# మామిడిలో సస్యరక్షణ చర్యలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మామిడిలో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని ఉద్యానవనశాఖ అధికారి కె.రెడ్డయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన మామిడి తోటలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతులకుపలుసలహాలుసూచనలుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూత రావడం రాత్రి వేళల్లో చల్లని వాతావరణం, పగటిపూట ఎక్కువ ఉష్ణోగ్రతలపైఆధారపడి ఉంటుందన్నారు. వాతావరణ పరిస్థితులు కొమ్మల్లోని హార్మోన్ల నిష్పత్తి కొమ్మకు తగినంత వయసు అనేది పూత రావడానికి ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే మామిడిలో పూత నుంచి కోత వరకు చేపట్టాల్సినసస్యరక్షణచర్యలు,రైతులుఆచరించాల్సినసస్యరక్షణపై వివరించారు. అధికారులసూచనలు, సలహాలు పాటించడం ద్వారా మామిడిలో అధిక దిగుబడులు సాధించొచ్చన్నారు. ఆర్బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచే వరకు విధుల్లో చేరం

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచే వరకు విధుల్లో చేరమని లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సుకుమారి అన్నారు. లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం వద్ద 28వ రోజు అంగన్వాడీల ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్లు హాజరై విధుల్లో చేరాలని, చేరేవారు మధ్యాహ్నం లోపల పేర్లు తెలపాలని కోరగా అంగన్వాడీలు విధుల్లో చేరమని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం వేతనాలు పెంచకుండా అంగన్వాడీలపైన కనికరం లేకుండా చూస్తున్నదనీ, ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాలని భావిస్తుందని అంగన్వాడీలు ఐకమత్యంతో సమ్మె ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు,లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీ ని తలపిస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలన

### ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం –డీఎస్సీ విడుదల చేయమంటే అరెస్టు చేస్తారా....

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమర్జెన్సీ ని తలపిస్తున్న జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ విడుదల చేయమంటే అరెస్టు చేస్తారా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ మండిపడ్డారు. సోమవార సాయంత్రం పోలీసులు నోటీసు ఇచ్చారని మంగళ వారం ఉదయం మే ఇంటిదగ్గర డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ ను పోలీసులు అరెస్ట్ చేసి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటు నిరుద్యోగులను నయవంచన చేసిందని తక్షణమేమెగా డీఎస్సీ పై ప్రకటన చేయాలని లేని పక్షంలో ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని డివైఎస్ఐ రాష్ట్ర కమిటీ హెచ్చరించిందని డీఎస్సీ ప్రకటన చేయకపోగా పోరాడుతున్న




నాయకత్వాన్ని అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో 1.88లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కేవలం 1. 69లక్షలు మాత్రమే ఉన్నారని దాదాపు 18,520 ఖాళీగా ఉన్నాయని ఇవే కాక ఈనెల చివరి నాటికి మరో 5వేలమంది ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్నరని తెలిపారు. కేంద్రం చేబుతున్న లెక్కలు ప్రకారం 40వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 117జీవో పేరుతో మరో 10వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని గుర్తు చేశారు. తెలుగు మీడియం తీసివేసి 15 వేల ఉపాధ్యాయపోస్టులనురద్దుచేసిందని చెప్పారు. జగనన్నా ప్రభుత్వంలో 2వేల పాఠశాలలు మూసివేసిందని ఇప్పటికే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 9వేలు ఉన్నాయని ఇప్పుడు ప్రభుత్వం ఖాళీలు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు డ్రాపౌట్ కావడం లేదా ప్రైవేటు స్కూళ్లలోజాయిన్ అవ్వడం జరుగుతుందని దాదాపు రెండేళ్లలో 6లక్షల మంది విద్యార్థులు ఇలా డ్రాపౌట్ అయ్యారని గుర్తుచేశారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసంనాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన విధానం 2020 రద్దు చేయాలనిరాష్ట్రంలోఅమలు చేయడం సిగ్గుచేటన్నారు. తక్షణమేమెగాడీఎస్సీప్రకటించాలని కోరారు. ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపితేశంకరగిరిమాన్యాలుతప్పవని హెచ్చరించారు.

# నాణ్యమైన విద్యబోధనకు నెలవు బి.టి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల

### – ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించిన అధ్యాపకులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వంద సంవత్సరాల చరిత్ర గల బి.టి.ప్రభుత్వ కాలేజీలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు పరచుకోవాలని కళాశాల అధ్యాపక బృందం పిలుపునిచ్చింది. కళాశాలకు చెందిన అధ్యాపకులు మంగళవారం అడ్మిషన్ క్యాంపైన్ – 2024 భాగంగా గుర్రంకొండ, కలిచర్ల, తంబళ్లపల్లెలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్ళి అక్కడి విద్యార్థులను కలుసుకొని బి.టి.కళాశాలలో చేరమని పిలుపునిచ్చారు. అధ్యాపక బృందం మాట్లాడుతూ బి.టి.కాలేజీ ప్రస్తుతం పూర్తిగా ప్రభుత్వంలో విలీనం అయిపోయిందని,కళాశాలకు ప్రస్తుతం ప్రభుత్వ ఆధ్యాపకులు వచ్చి చేరారని పేర్కొన్నారు. కళాశాలలో ప్రభుత్వ ఉన్న కోర్సులు,హాస్టళ్లు,తరగతి గదులు, అధునాతనమైన ల్యాబులు, విశాలమైన క్రీడామైదానాలు,లక్ష పుస్తకాలతో అతిపెద్ద లైబ్రరీ, ఎన్.ఎస్.ఎస్,ఎన్.సి.సి, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ,మొదలైన సౌకర్యాల గురించి వివరి ంచి చెప్పారు. బీటీ ప్రభుత్వ కాలేజీ యూని వర్సిటీగా కూడా ప్రకటింపబడిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మదనపల్లి ప్రాంతంలోని విద్యా ర్థులందరూసద్వినియోగం చేసుకోగలరని పిలుపు నిచ్చారు. క్యాం పెయినులో అధ్యాపకుల



సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యం.రాఘవ రెడ్డి,ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ గన్నవరం శ్రీదేవి,బాటనీ అధ్యాపకులు డాక్టర్ శైలజ,వైస్–ప్రిన్సిపల్ డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు,కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ జి.చిన్నారెడ్డి పాల్గొన్నారు.

# జనసేనగల్ఫ్ కువైట్ కన్వీనర్‌గా ఆలీ షేక్ నియామకం జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా :అలీషేక్

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** జనసేనగల్ఫ్ కువైట్ కో కన్వీనర్‌గా ఆలీ షేక్ నియమించడం జరిగింది ఈ సందర్భంగా సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ 2014 సంవత్సరం జనసేన పార్టీ పెట్టినప్పటి నుండి జనసేన పార్టీ పైన పవన్ కళ్యాణ్ పైన అభిమానంతో కొనసాగిన నా ఈ రాజకీయ ప్రయాణంలో నన్ను గుర్తించి గల్ఫ్ జనసేన కువైట్ కో కన్వీనర్‌గా ఎంచుకున్నందుకు జనసేన పార్టీకి పవన్ కళ్యాణ్ కి ముఖ్యంగా గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్లు కువైట్ కన్వీనర్లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు గల్ఫ్‌లో జనసేనకి సంబందించి ఇం



తకీ ముందు ఎవరికి వారు కార్యక్రమం చేసుకొనే వారు ఇప్పుడు పార్టీ నుండి అధికారికంగా ఒక కమిటీ ఏర్పాటు చేయడం శుభపరిమాణం అన్నారు తన పై ఉంచిన ఈ నమ్మకానికి నా వంతుగా బాధ్యతాయుతంగాఉంటాననిరానున్న రోజుల్లో నా వంతు పూర్తి సహకారాన్ని, సహాయాన్నిపార్టీ అభివృద్ధి కొరకు అందిస్తానని అన్నారు అంతే కాకుండా ముస్లిం జన సైన్యం (ఉమ్మడి కడప జిల్లా)పేరు తో ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారీగా జనసేన పార్టీకి మద్దతుగా నిలుచున్న ముస్లిం సోదరులందరినీ ఏకం చేయడం తద్వారా జనసేన పార్టీలో నిర్మాణాత్మ కంగా ముస్లిం మైనార్టీ సోదరులు ప్రధాన భూమిక పోషించేలా చేయ డం. అలాగే ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని నియోజక వర్గాల వారీగా ముస్లిం మైనారిటీ సోదరులు పడుతున్న కష్టనష్టాలను తెలుసుకొని ఎం జె ఎస్ కడప తరపున గళమెత్తి వారికి అండగా నిలబడడం అవ సరమైతే వారిని ఆర్థికంగా ఆదు కోవడం. నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తూ ఏదైతే పవన్ కళ్యాణ్ చెప్పిన అధికారం చేపట్టని వర్గాలు రాజకీయ అధికారం చేపట్టాలి అన్న మాటను సాధికార దిశగా మన ముస్లిం సోదరుల నుండి రానున్నరోజుల్లో యువ నాయకులను జనసేన పార్టీకి అందించడం అంతిమ ఉద్దేశం/లక్ష్యం. రాబోయే ఎన్ని కలలో తెలుగు దేశం జనసేన కూటమి ఆంధ్రప్రదేశ్ లో అఖండ మెజారిటీ తో గెలవ బోతుంది అని ఈ సందర్భంగా తెలిపారు

# మోకాళ్లపై నిల్చుకొని సమ్మె చేస్తున్న అంగన్వాడీలు

### – ఉద్యమాన్ని నీరుగార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం

### – అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు



మోకాళ్లపై నిరసన చేస్తున్న అంగన్వాడీలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి వర్కర్లు మంగళవారం మోకాళ్లపై నిల్చుకొని నిరసన వ్యక్తం చేశారు అంగన్వాడిగా సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వ్యవస్థని సిఐటియు యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి లక్ష్మీదేవిలు హెచ్చరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉంటే వారి పైన ఏ స్మ ఉపయోగించడం చాలా దారుణం అన్నారు మాకు తగిన వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతున్నామే గాని మా సమస్యలను అణగ తొక్కితే సమస్యలు మరింత ఉధృతం అవుతారని వారన్నారు. జమ్మల మడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేస్తున్న ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మోకాళ్లపై నిలుచుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను అణిచివేయాలని నోటీసులు ఇచ్చేందుకు సిద్ధం అవుతుందని, అయితే తాము నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ,లక్ష్మీదేవి, కులాయమ్మ, నరసమ్మ,సిఐటియు నాయకులు దాసరి విజయ్, సిపిఐ ప్రసాద్, పాల్గొన్నారు.

# జైల్లో నైనా పెట్టండి మా జీతాలైన పెంచండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో 29వ రోజున సమ్మె చేయడం జరిగింది . అనంతరం సమ్మెలోబాగంగా ఛలోజైల్ జైల్ భరో అంటూ, జైల్లో నైనా పెట్టండి మాజీతాలైన పెంచండి అంటూ ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ కు వెళ్లి రాస్తారోకో కార్యక్రమం చేయడం జరిగింది. తదినంతరం పోలీసులు పోలీస్ స్టేషనుకు తరలించడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవప్రసాద్ అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి మేరీ వారు సంయుక్తంగా మాట్లాడుతూ ఎస్మా చట్టం నెంబరు2ను అంగన్వాడీ లుపైన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జారీ చేయడంతో పెద్ద ఎత్తున అంగన్వాడీలు అంగన్వాడీలు మండిపడ్డారన్నారు. వేతనం ఇచ్చే అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2 ను వదలడం సిగ్గుచేటు అన్నారు .మా మీద అంగన్వాడీల పైన ఉక్కు పాదం మోపాలని కేసులు పెట్టాలని జైలు పెట్టారు జైల్లో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు ముందుగానే జైలు భరో కార్యక్రమంగా జైలుకుమేమేవచ్చామని వారన్నారు . పోలీస్టేషన్లోనే కూర్చొని అంగన్వాడీలు నిరసన తెలుపడం జరిగింది. స్టేషన్లో పోరుమామిళ్ల కలసపాడు కాశినాయన మండలాల లీడర్లని సిఐటియు నాయకత్వాన్ని పేర్లన్నిటిని స్టేషన్లో రాసుకోవడం జరిగిందన్నారు .ఇలాంటి కేసులు ఎన్ని అయినా అంగన్వాడి సమ్మె విరమించేది లేదని, జీతాలు పెరిగేంతవరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల వైపు వచ్చి చర్చలకు పిలిపించి వారి న్యాయమైన కోరికల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారన్నారుఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బొజ్జ చిన్నయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ కెవిపిఎస్ మండల నాయకులు రత్నం ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు బసిరెడ్డి వినోదా దేవి,.మేరి మండలనాయకురాల్లు దస్తగిరిమ్మ జ్యోతిమ్మ విషయమ్మ లక్ష్మీదేవి అంజనమ్మ స్వాతి మూడు మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేయాలి

– రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏ.వి.రమణ



తాహసిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, రైతులకు భూములు స్థలాల విషయంలో న్యాయపరంగా నష్టం చేకూర్చే విధంగా తీసుకొచ్చినటువంటి భూ హక్కుల చట్టం 2023 ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయాలని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ పేర్కొన్నారు.మంగళవారం రైతు సేవా సమితి దువ్వూరు మండల సభ్యులతో కలిసి మండల తహసీల్దార్ రామకుమారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఈ చట్టం వల్ల సాధారణ మధ్యతరగతి ప్రజలకు రైతులకు నష్టం జరుగుతుందని రెవెన్యూ స్థాయి అధికారులకు ఈ సమస్య పైన నిర్ణయం చేసే అధికారం ఇస్తే అధికారంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీ నాయకులు స్థానిక రెవెన్యూ అధికారులు కలిసి ఎటువంటి సమస్య లేకపోయినా తను చెప్పిన మాట వినక పోయిన తమకు ఆర్థికంగా సహాయం చేయకపోయినా రైతులపై, ప్రజలపై వేధింపులకు పాల్పడి ఇబ్బందులకు గురి చేస్తారన్నారు .అందుకే అధికార పార్టీ తీసుకొచ్చినటువంటి ఈ చట్టం పైన చట్టం ప్రజలకు, రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉన్న తమ పార్టీ అధికారంలోకి వస్తే తమకు ఉపయోగపడుతుందని చట్టాన్ని ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు వ్యతిరేకించడం లేదని కేవలం న్యాయ వాదులు మాత్రమే చట్టం పైన ఉద్యమిస్తున్నారని ఇప్పటినుంచి జిల్లాలో రైతు సేవా సమితి కూడా చట్టానికి వ్యతిరేకంగా ప్రజలకు, రైతులకు చట్టం పైన గ్రామాలలోఅవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టి న్యాయవాదులతో పాటు రైతు సేవా సమితి నాయకులు కార్యకర్తలు కూడా ఉద్యమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి దువ్వూరు మండల కార్యదర్శి సీతారాముడు, బయనపల్లె అశోక్, కత్తి నాగిరెడ్డి, న్యాయ విద్యార్థి విభాగం యూనియన్ నాయకుడు గంజికుంట నాగరాజు పాల్గొన్నారు.

# మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :**
బి.వెంకటేశ్వర్లు (55) అనే వ్యక్తి బిక్షాటన చేస్తూ యాక్సిడెంట్ అయ్యి చనిపోగా గవర్నమెంట్ హాస్పిటల్ పోలీస్ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించడానికి బందువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,శ్రీకాంత్, సుబహాన్,కృప అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిసెట్టీ వెంకటలక్షుమ్మ, కే.సుమన్ బాబు,సురేష్,శ్రీరామ్, గవర్నమెంట్ హాస్పిటల్ సిబంది,రవి తేజ,గంగాధర్, తదితరులకు ఏ శుభకార్యానికైనా పిలవగానే వస్తారు కానీ చావుకు చాలామంది వెనుక ఉంటారు. తెలిసిన బంధువులు చనిపోయిన కూడా చాలామంది ఏమవుతుందో అని వెనకడుగు వేస్తూ ఉంటారు కానీ మీరు మాకు ఆత్మీయుల వలె వచ్చి ఈ కార్యక్రమాన్ని చేయడం మాకెంతో సంతోషంగా అనిపించింది అని బంధువులు మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము..

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చి తప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి

15వ రోజు సమ్మె లో సంకెళ్లతో నిరసన – మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చి తప్పిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ ఎస్ జగన్ మోహన్ రెడ్డి మొండివైఖరి విడనాడాలనిమంగళ వారం నాడు మున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 15వ రోజులో భాగంగా పట్టణం లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మస్టర్ పాయింట్ వద్ద సంకెళ్లతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ . విజయ్ కుమార్ మాట్లాడుతూముఖ్య మంత్రి మంత్రుల కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రత్యక్ష జోక్యం చేసుకోవాలని,లేనియెడల ఆందోళనలు ఉధృతం అవుతాయని,కార్మిక సమ్మెను సకాలంలో పరిష్కరించకపోగా ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటం శోచ నీయమని,అరెస్టులు, బెదిరింపులు, నిర్బంధాలతో కార్మికుల సమ్మె పోరాటం ఆగదని, ముఖ్య మంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట తప్పారని, సమ్మె వలన ప్రజలకు కలిగే అసౌకర్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఒకవైపు కరోనా విస్తరిస్తోందని, ప్రజారోగ్యం క్షీణిస్తోందని, పట్టణాలు మురికి కంపు కొడుతూ డ్రైనేజీలు పొంగిపొర్లు తున్నా ప్రభుత్వానికి చలనం లేదని,కార్మికులపై నెపం నెట్టి తప్పుకోవాలని ముఖ్యమంత్రి చూస్తు న్నారని,కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, సమ్మెను సకా లంలో పరిష్కరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని,ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఆందోళన విస్తృతం అవుతుందని, వామ పక్షాలు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు రంగంలో దిగుతాయని, ప్రజా మద్దతును కూడగడతాయని దానిఫలితం ప్రభుత్వం అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శేఖర్ నాగన్న అధ్యక్ష కార్యదర్శులు ఏసుదాసు, దాసరి.విజయ్ ఎస్ఎఫ్ఐ–డివైఎఫ్ఐ బాధ్యుడు ఏ.వినయ్ కుమార్ పారిశుధ్య కార్మికులు తదితరులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కు వినియోగం దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం: అభిలాష్(ఏబీవీపీ)



**కలసపాడు మేజర్‌న్యూస్ :**
రానున్న ఎన్నికల గురించి ఏబీవీపీ విద్యార్థి నాయకుడు కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ దేశ సార్వత్రిక ఎన్నికలు వచ్చే మూడు నెలల్లో జరగబోతున్నాయనేది మనందరికీ అవగతమే. ప్రతి పౌరుడు సమాజం పై తనకున్న బాధ్యతను “ఓటు” రూపంలో చాటుకోవలసిన సమయం ఎన్నికల రూపంలో రానే వస్తోంది. ఒక్క ఓటు దేశ భవి ష్యత్తును ఏ విధంగా తీర్చిదిద్దుతుందో గత చరిత్రపై కాస్తోకూస్తో అవగా హన ఉన్న ప్రతి పౌరుడికి తెలుసు. ఏ ఎన్నికలోనైనా పౌరులు మొదటిసారి వేసే ఓట్లకి అధిక ప్రాధాన్యం ఉంటుంది.సమాజ దశ దిశ నిర్దేశించేది అవే. గత ఎన్నికల అంకెలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది.గత నవంబర్ లో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో 60 లక్షలకు పైగా మొదటిసారి వేసిన ఓట్లు నమోదు కావడం విశేషం.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కనీసం రెండు కోట్లకు పైగా నమోదయ్యే అవకాశం ఉంది. అయితే యువతలో ఎన్నికల పై ఆసక్తి రోజురోజుకీ తగ్గుతోండటం విచారించదగినది.దీనికి కారణం ప్రజాస్వామ్యంలో ఓటు శక్తి గురించి యువతకు అవగాహన లేకపో వడమే.గతంలో ప్రతి యూనివర్సిటీలో విద్యార్థి సంఘ ఎన్నికలు జరగడం కారణంగా ప్రతి విద్యార్థికి “ఓటు” విలువ తెలిసేది. దురదృష్టవశాత్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాల్లో కొన్ని దశాబ్దాలుగా విద్యార్థి ఎన్నికలు జరగకపోవడం వల్ల విద్యార్థుల్లో ఎన్నికలపై అవగాహనలేనిఏర్పడింది.ప్రభుత్వాలుఈవిషయంలో విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి విద్యార్థి తమ మొదటి ఓటును వినియోగించుకొని దేశ భవిష్యత్తులో, సామాజిక అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

# రత్నం ఇంగ్లీష్ మీడియంహై స్కూల్‌లో షేక్ ఫాతిమా బేగ్ జయంతి వారోత్సవాల కార్యక్రమం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** బద్వేలు ఆవాజ్ కమిటి ఆధ్వర్యంలోఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బి .గురుమూర్తి మాట్లాడుతూ షేక్ ఫాతిమా 1831 జనవరి 9వ తేదీన మహారాష్ట్రలో జన్మించారు. అలాగే భారత దేశపు మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా అణగారిన వర్గాలకు బాలికల విద్య కొరకు సావిత్రిబాయి పూలేతో కలిసి మహాత్మా జ్యోతిరావ్ పూలే పూణే లోస్థాపించిన బాలికల పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేసిన స్త్రీ విద్యాదాత అని కొనియాడారు. రత్నం ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ తలారి రత్నం మాట్లాడుతూ అధునిక భారత విద్యారంగానికి మార్గదర్శకురాలు మనువాద అగ్రవర్ణ సాంప్రదాయ వాదులు శూద్రులకు విద్యను నిరాకరించి నప్పుడు దళిత ఆదివాసి మైనారిటీ వర్గాలకు మహిళలకు పిల్లలకు విద్యా హక్కు కోసం గళమెత్తిన ధీరవనిత షేక్ ఫాతిమా బేగ్ అని కొనియాడారు. అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లతో కలిసి విద్యాభివృద్ధికి పాటుపడిన త్యాగమయి అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆవాజ్ పట్టణ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సత్తార్ మరియు జగన్ ట్రావెల్స్ కెబి రసూల్ , కాంగ్రెస్ బద్వేలు నియోజకవర్గ యువజన అధ్యక్షులు షేక్ మహీర్ భాష , రత్నం స్కూల్ ఉపాధ్యాయ బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు హెచ్ఆర్ పాలసీని అమలు పరచాలని ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సుబ్రమణ్యం డిమాండ్



**కాశి నాయన మేజర్ న్యూస్:**
కాంట్రాక్ట్, అవుట్డ్ సోర్సింగ్ ఉద్యోగాలకుహెచ్ఆర్పాలసీనిఅమలు పరచాలని డిమాండ్ చేసిన ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిల్‌యు సుబ్రమణ్యం ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కష్టానికి తగ్గ ప్రతిఫలం లభించగా ఎంతో బరువు బాధ్యతలతో రాష్ట్రంలో ఉన్నకాంట్రాక్ట్, ఉద్యోగాలకు ప్రయో జనం కలిగే హెచ్ ఆర్(హ్యూమన్ రిసోర్స్ పాలసీ ప్రభుత్వ వెంటనే ప్రభు త్వం అమలు చేయాలని ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ యు. సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు గడచిన నాలుగు సంవత్సరాల నుండి ఎంతో ఓర్పుతో వేచి చూసిన ప్రభుత్వ ఉద్యోగ భద్రత, హెచ్ ఎ, హెచ్ఆర్ఏ, సామాజిక భద్రతా పథకాలు, ఈపీఎఫ్ ఈఎస్ఐ,అమలు సీనియార్టీ ప్రకారం వేతనాలు పెంపు తదితర అంశాలు ఏమాత్రం పట్టించుకోలేదని ఇకనైనా ఈ అంశాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీల పై ఎస్మాప్రయోగించడం అన్యాయం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు గోసాల దేవి రాష్ట్ర నాయకులు ఎన్ శాంతయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి పోయేకాలం దగ్గర పడింది. అంగడవాని పై ఏప్మా ప్రయోగం ఎన్నికలకు 3 నెలలు ముందే నన్ను ఓడించండి అని కోరుకుంటున్నా జగన్ రాష్ట్రవ్యాప్తంగా సంఘటిత కార్మికులు సమ్మె చేస్తూ ఉంటే పట్టించుకోని ప్రభుత్వం కార్మికుల సగటు ఓటు బ్యాంకులతో ఓటమి తప్పదు రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 12 నుండి అంగడివాని వర్కర్స్ అండ్ హెల్పర్స్ అంగడి అంగడివాని కార్యకర్తలు తన న్యాయమైన డిమాండ్ల పై సమ్మె చేస్తూ ఉంటే వారి సమస్యలను వినడానికి కూడా తీరక లేకుండా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పోయే కాలం దగ్గర పడి అంగడివాడలపై ఎస్మా ప్రయోగిస్తూ జీవో నెంబర్.2 విడుదల చేశారని ఇది చాలా దుర్మార్గపు చర్యా అని . అంగ డివాని వర్కర్స్ అండ్ హెల్పర్స్ దేశమంతటా కరోనా అనే మహమ్మారి విజిరిపిస్తున్న సమయంలో దేశమంతా లాక్ చేసిన ప్రజలతోనే ఉండి బా బాలింతలకు శిశువులకు అండగా నిలబడి అంగన్వాడీ మరియు పిల్లల అవసరాలు గురించి ఎవరికి ఎక్కువ అవగాహన ఉందని వారు అన్నారు సమ్మెలో ఉన్న అంగన్వాడి కార్మికుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించ దానికి బదులు ఎస్మా చట్టాన్ని ప్రయోగించి సమ్మెను అణిచివేయడానికి పూలుకోవటం అధికారం ఉంది కదా అని నేతృత్వం పోగొడకపోతే ప్రజా ఉద్యమాలు మరింత ఎగసి పడతాయని వారు హెచ్చరించారు . అగ్రిగోల్డ్ వారు ఇలా అనేకమంది రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలతో అడుగుతూ ఉంటే ఏవి పట్టనట్టు చె విటోడు ముందు శంకు ఊదినట్లు ఉంది రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహారం ఉందని అంగన్వాడి వర్కర్స్ అంటూ హెల్పర్స్ కుటుంబ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపుతారని వారు అన్నారు

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి...

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ .సలీం భాష కోరారు. మంగళ వారం కార్పెంటర్ యూనియన్ నాయకులు బాలకృష్ణ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం భాష మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని,గత ప్రభుత్వాలు నేడు పాలకులు సంక్షేమ బోర్డు నిధు లు ఇతర అవసరాలకు వాడుకున్న 12 వందల కోట్ల రూపాయలు భవణ నిర్మాణ కార్మికుల సంక్షే మానికి ఉపయోగించి నిర్మాణ రంగ కార్మికు లను ఆదుకోవాలని, డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభు త్వం ఏర్పాడినప్పటినుంచి భవన నిర్మాణ కార్మికుల ను చిన్న చూపు చూడడమే కాకుండా సంక్షేమ బోర్డు నిర్వరం చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో బి. కొత్తకోట కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కే బాలకృష్ణ, యూనియన్ ట్రెజరర్ ఎస్ గఫూర్, యూనియన్ నాయకులు రమేష్, కే శ్రీనివాసులు, జె.బాబా జాన్, ప్రసాద్, ఎస్. కాముష, సి. కుమార్, షౌకత్, మస్తాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రజా సంఘాల నేతలు

**మదనపల్లె మేజర్న్యూస్ :** రాష్ట్ర వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలపై ప్రయోగించిన నిరంకుశ ఎస్మా చట్టాన్ని, మున్సిపల్ కార్మికులపై నిర్బంధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె పట్టణం బెంగళూరు బస్టాండ్ నందు కార్మిక, వ్యవ సాయ కార్మిక, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఎస్మా రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకో సందర్భంగా బెంగళూరు బస్టాండ్ లో ట్రాఫిక్ స్తంభించింది. వన్ టౌన్ సీఐ మహమ్మద్ అలీ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియం త్రించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా పోలీ సులు, నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది. గంటకు పైగా జరిగిన రాస్తారోకో కార్యక్రమం సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రభుత్వం అంగన్వాడీ కార్మికులపై ఎస్మాను ప్రయోగించి తన నిరంకుశ పాలనను నిరూపించుకుందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎస్మాను ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం అరెస్టులు చేయించి పోలీస్ స్టేషన్లో నిర్బంధిస్తున్నదని, కార్మికుల ప్రజాతంత్ర హక్కు లను హరిస్తున్నదని నిరంకుశ చట్టాలు, నిర్బం ధాలు ఆపకపోతే జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధ పద్ధతులను విడనాడి అంగ న్వాడి, మునిసిపల్, సర్వ శిక్ష అభియాన్ కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులను భయపెట్టి ,వేధించి, నిర్బంధ చర్యలకు పూనుకున్న ఏ ప్రభు త్వం, పాలకులు బతికి బట్ట కట్టలేదన్న వాస్తవాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రహించాలని అన్నారు.




ఎస్మా చట్టం ,నిర్బంధంపై అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాలు మాత్రమే నేడు జైలు భరో నిర్వహించాయని ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే జిల్లాలోనిరాజకీయపార్టీలన్నిటిని, ప్రజలను సమీక రించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ మాట్లాడుతూ అంగన్వాడీలు గత 29 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరి వీడకపోవడం దారుణమన్నారు. అంగన్వాడీల సంక్షేమం కోసం గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, కేంద్రంలోని మోడీ అమలు చేయడం లేదని తెలి పారు. అంగన్వాడీల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగిం చడం, బెదిరింపులు, నోటీసులు ఇవ్వడం మానుకొని తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమా ండ్ చేశారు. నిర్బంధాలకు, అరెస్ట్లకు, కేసులకు అంగన్వాడీలు భయపడే వారు కాదని, ఇటువంటి ప్రభుత్వాలను అనేకం చూశారని వివరించారు. చేనేత ఐక్యవేదిక నాయ కులు నాగరాజు మాట్లా డుతూ అంగన్వాడీలకు గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామన్న ముఖ్య మంత్రిహామీ అమలు చేయాలని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలు అనేక సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, నారాయణ, ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు సవిత, విఓఏ సంఘం నాయకులు సుమతి, విశ్వనాథ్, చేనేత కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర ప్రసాద్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు చిన్నికృష్ణ, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రెడ్డిప్రసాద్, చాంద్ బాషా, టాక్సీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు రాజశేఖర, రైతు సంఘం నాయకులు చలపతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పూజిత న్యూట్రిషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు లోని కడప రోడ్లో జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా ఉన్న పూజిత న్యూట్రిషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో కార్మికులకు కండక్టర్లకు మరియు డ్రైవర్లకు ఉద్యోగులకు మరియు ప్రయాణికులకు ఉచిత హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఎత్తు బరువు శరీరంలో కొవ్వు శాతం చెడు నీటి శాతం మెటా బాలిక్ వయస్సు ఎముకల బలం కండ శాతం వంటి వాటిపై అవగాహన గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ సెంటర్ నిర్వాహకులురాజేశ్వరి ,మహేశ్వరి, కండక్టర్లు పాల్గొనడం జరిగింది.






**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో ,నియోజకవర్గంలోని అందరూ మహిళలకు మగ్గం వర్క్ ఉచితంగా నేర్పిస్తామని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ అదినేత పార్థసారథి తెలియజేశారు. రైల్వే కోడూరులో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గిరిజమ్మ వీధి నందు గల గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయం లో మహిళలందరికీ మగ్గం వర్క్ ఉచితంగా అన్ని రకాల డిజైన్లు లో నేర్పిస్తామని ఆయన తెలిపారు. మగ్గం వర్క్లో శిక్షణ తర్వాత మహిళలు స్వయం ఉపాధితో ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో ఐదు మండలాలకు సంబంధించిన మహిళలు ఎవరైనా నేర్చుకోవాల్సిన వారు రావచ్చునని ఆయన తెలియజేశారు.

# అంగన్వాడీలు రాస్తారోకో

**చిట్వేరి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్యాల మండలం అంగన్వాడీల సమ్మె 29వ రోజు చిట్వేల్ లోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి ఐ సి డి సి ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె తీవ్రతను పెంచుతామనిసిఐటియు సభ్యులు సుజాత జిల్లా వ్యవసాయకార్మిక సంఘం సభ్యులు పందికాల మనీ అన్నారు ఇప్పటికైనా ఏస్మా చట్టాన్నిప్రయోగించడానికి వారు తప్పు పట్టారు సిఐటియు సభ్యులు సుధామణి సభ్యులుభాన శైల శాంతమ్మ శ్రీదేవి కెవిపి సభ్యులు పెంచలయ్య చిట్వేలి సిఐటియు సభ్యులు జీలకర సిద్దు ,నాని తదితరులు పాల్గొన్నారు



# కోమ న్నూతల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని కోమ న్నూతల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులచే చేతి వ్రాత పోటీలు, కబడ్డీ పోటీలు, ముగ్గులు పోటీలు, తదితర విభాగాలలో సోమవారం పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలు అన్నిటిలో గెలుపొందిన విజేతలకు, యెల్లిపాలెం మధుసూదన్ రెడ్డి ఆర్థిక సహాయంతో విలువైన బహుమతులను అంద జేయడం జరిగింది అన్నారు. ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ ఈ నెల 15వ తేదీ అయితే, ముందస్తుగా పాఠశాలలో సరిగ్గా వారం ముందుగానే అనగా 8వ తేదీనే సంక్రాంతి శోభ వచ్చిందని, అందుకు మూల కారకులైన యెల్లిపాలెం మధుసూదన్ రెడ్డిని పాఠశాల తరఫున మనస్ఫూర్తిగా అభినంది స్తున్నామని , మా పాఠశాల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని వారు అన్నారు. బహుమతి ప్రదాత అయినా మధుసూదన్ రెడ్డి ఇవాళ కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేకపోయినందుకు చింతిస్తున్నామని, ఈ మాసంలోనే వారిని మన పాఠశాలకు ఆహ్వానించి చిరు కృతజ్ఞతలు తెలియజేస్తామని ఉపాధ్యాయులు అన్నారు.ఆంగ్లభాష బోధకులు వీర భాస్కర్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గంగ శేఖర్ రెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగార్జున తదితరులు చేతి వ్రాత పోటీలలో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోటీలో పాల్గొన్న విద్యార్థులందరూ, తమ చేతి వ్రాతను అద్భుతంగా వ్రాశారని, ఇదే దస్తూరిని ఇంకా మెరుగుపరుచుకుని భవిష్యత్తులో మరిన్ని బహుమతులను గెలుచుకోవాలని వారు ఆకాంక్షించారు. చేతి వ్రాత పోటీలు ప్రతినెల మన పాఠశాలలో నిర్వహిస్తామని, కావున అందరూ ప్రతి రోజు ఎలాంటి పద దోషము లేని విధంగా తమ చేతి వ్రాతను సాధన చేయాలన్నారు.ముగ్గుల పోటీలో న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన హిందీ భాషా బోధకురాలు శ్రీమతి ఉమా మాట్లాడుతూ, స్వల్ప వ్యవధి లోనే ముగ్గుల పోటీలు నిర్వహించినప్పటికీ, విద్యార్థినీలు అందరూ మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అందమైన రంగ వల్లులు మన పాఠశాల మైదానంలో వేయడం చాలా అభినందనీయమని, ఈ పోటీల వల్ల విద్యార్థినిలలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి బయటకు వచ్చిందని, దీనికి బహుమతులు ఇచ్చి పాఠశాల విద్యార్థినిలను ప్రోత్సహించిన మంచి మనిషి మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.పాఠశాలలో 7 వ తరగతి విద్యనభ్యసిస్తున్న నవదీప్ అనే విద్యార్థి, హరిదాసు వేషం వేసి అందరినీ ఆకట్టుకున్నారు. మన సాంప్రదాయ పద్ధతిలో భాగంగా, ప్రధానోపాధ్యా యులు తో పాటు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ, పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఉదయ్, నితీష్, వరుణ్ తదితర విద్యార్థులు డప్పు వాయిస్తుండగా హరిదాసు ముందు నడుస్తుండగా, పాఠశాల ఆవరణంలో ముగ్గులు వేసిన ఇంటి ముంగిళ్ళ వద్దకు వెళ్లారు. ఆ ఇళ్లలో ఉన్న విద్యార్థినిలు తమ గుమ్మం వద్దకు వచ్చిన హరిదాసుకు సాంప్రదాయ రీతిలో నుదుటిన తిలకం దిద్ది, తమ పొలాల్లో పండిన ధాన్యాన్ని హరిదాసు శిరస్సుపై ఉన్న పాత్రలో భక్తి పూర్వ కంగా వేసి, హరిదాసు కు నమస్కరించారు. తదుపరి పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు అందరూ భోగిమంటలు వేయడం జరిగింది. విద్యార్థినిలు అందరూ భోగిమంటల చుట్టూ , ఆ పండుగకు సంబంధించిన పాటలకు అనుగుణంగా సాంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాతృభాష బోధకులు నారాయణస్వామి, జీవశాస్త్ర బోధకులు నాగేశ్వర్ రెడ్డి, గణిత శాస్త్ర బోధకులు నాగార్జున రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు..

## ఎనిమిది మంది జూదరుల అరెస్ట్ -రూ. 10 వేల నగదు సీజ్

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి తాలూకా సీఐ ఎన్.శేఖర్, ఎస్సై రవికుమార్ కథనం మేరకు వివరాలు.. మదనపల్లి మండలంలోని బార్లపల్లి అడవిలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు ఎస్సై రవికుమార్ మరియు సిబ్బంది వెళ్లి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. పట్టుబడిన పేకాట రాయుళ్ల వద్ద నగదు రూ. 10 వేలు స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి, విచారణ అనంతరం నిందితులపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశామని తెలిపారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం...



**కడప మేజర్‌న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు 20 24 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడం ఖాయమని టిడిపి కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జి వి ఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని బాలికల జూనియర్ కళాశాల ఎదుట ఉన్న దుకాణాల నుంచి ప్రారంభించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ టిడిపి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సైకో పాలనలో అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని చెప్పారు. అన్ని వర్గాల వారికి న్యాయం చేసేలా టిడిపి మేనిఫెస్టో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు 15 వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు, మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి ,మాజీ వార్డు నంబర్ జయరాం రెడ్డి పాలకొండ గుడి మాజీ చైర్మన్ బోగి రెడ్డి ఓబుల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవేల కుంట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య,కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ , తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి, కొండాయ పల్లె ఎన్టీఆర్ విగ్రహం వ్యవస్థాపకులు మన్నెం చలపతి రావు, 47 వడివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, పల్లె సుధాకర్ రెడ్డి,46 డివిజన్ నాయకులు మురళీమోహన్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్,39 వ డివిజన్ నాయకులు ఇలియాస్, గౌస్ పీరు, బచ్చన్ పల్లె చెన్నారెడ్డి, పకీరు పల్లె గన్నేపటి వెంకటరమణ, ఉక్కాయ పల్లె రాజన్న యాదవ్, శంకరయ్య యాదవ్,మురళి యాదవ్,47 డివిజన్నాయకులుఆలమూరి ఈశ్వ రయ్య, అలం కానిపల్లె గంధం లక్ష్మణుదు,బీసీ సెల్ కడప నగర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్,రవి శంకర్ యాదవ్, 15 వ డివిజన్ సీనియర్ నాయకులు , మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, మాజీ వార్డ్ నెంబర్ ఊటుకూరు వెంకట సుబ్బయ్య,6 వ డివిజన్ కొండాయ పల్లె తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ల శివ, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, ఎన్టీఆర్ వీరాభిమాని రామానాయుడు, రామ సుబ్బయ్య నాయుడు ,అలంకనుపల్లె గంధం లక్ష్మణుడు , మృత్యుంజయకుంటరమేష్ బాబు, రాయల్ కరిముల్లా, రాజారెడ్డి, వెంకట రామిరెడ్డి, మొడ మీద పల్లె నాగ సుబ్బారెడ్డి, రమణారెడ్డి, చెన్నారెడ్డి, కొండాయ పల్లె బాబు యాదవ్ ,మహిళా నాయకు రాలు, తాటగిరి నిర్మల , ఉమాదేవి,మల్లేశ్వరి , దేవి,అమరావతి, తెలుగుదేశంపార్టీరాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు ,క్లస్టర్లు,యూనిట్,డివిజన్ఇన్చార్జులు వార్డు అధ్యక్షులు నగర నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.